RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 77 పేజీలు: 08 సోమవారం01 సెప్టెంబర్2025

## బీసీలకు గొప్ప వరం..

### 42% రిజర్వేషన్లకు అసెంబ్లీ ఆమోదం

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర అసెంబ్లీ బీసీలకు సముచిత అవకాశాల కల్పన కోసం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. 50% రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించడంతో, బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే దిశగా ముందడుగు వేసింది.నిర్ణయం సామాజిక న్యాయం, సమాన అవకాశాలను నిర్ధారించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత చర్యగా నిలిచింది. బీసీ సముదాయాల ఆకాంక్షలను నెరవేర్చే ఈ తీర్మానం సమాజంలో సమానత్వాన్ని పెంపొందించే దిశగా కీలకమైన అడుగుగా భావిస్తున్నారు.టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ నిర్ణయాన్ని హర్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి వర్గ ఉప సంఘానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు




## మా దేశం వదిలిపోండి..

### ఆస్ట్రేలియాలో నిరసనలు..



ప్రజా గొంతుక డెస్క్ ఆస్ట్రేలియాలోని కొంతమంది “ఆస్ట్రేలియా మా ఇల్లు, మా భూమి” అని నినాదాలు చేస్తూ నిరసనలకు పిలుపునిస్తున్నారు. వీరు వలసలను నిరోధించాలని డిమాండ్ చేస్తున్నారు. దీనికి సంబంధించి “ఐదేళ్లలో భారత్ నుంచి వచ్చిన వలసదారులు, గత వంద సంవత్సరాల్లో వచ్చిన గ్రీకు, ఇటాలియన్ వలసదారుల కంటే ఎక్కువ” అని ప్రచారం చేస్తున్నారు.ఈ ఉద్యమం ఆస్ట్రేలియాలో ఉంటున్న భారతీయులపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నిరసనలు హింసాత్మకంగా మారే అవకాశాలు తక్కువగా ఉన్నా, సామాజికంగా ఒంటరితనం, వివక్ష వంటివి పెరగవచ్చు. భారతీయులు వ్యక్తిగతంగా లేదా సామాజికంగా నిరసనకారుల ఆగ్రహానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి.

## కెసిఆర్ రాజీనామా చేయాలి

ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. ఇంత కీలకమైన సమావేశానికి కేసీఆర్ హాజరు కాకపోవడం చాలా దారుణమైన విషయం. అసెంబ్లీకి రాని కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలిఅనిసీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలకు ఉపయోగపడని వ్యక్తికి పదవి ఎందుకని ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ సమాధానం ఇవ్వకపోతే.. దోచుకోవడానికి కట్టారనే నిర్ధారణకు వస్తామని అన్నారు.








## టిక్‌టాక్ మళ్లీ ఎంట్రీ?..

ప్రజా గొంతుక డెస్క్ చైనా ఆధిపత్యంలో ఉన్న ప్రముఖ సోషల్ మీడియా యాప్ టిక్‌టాక్ మళ్లీ భారత మార్కెట్‌ను మళ్లీ టార్గెట్ చేస్తోందా? గురుగ్రామ్‌లోని తమ కార్యాలయంలో ఉద్యోగులను నియమించేందుకు టిక్‌టాక్ లో కొత్తగా నోటిఫికేషన్ జారీ చేయడంతో ఈ ప్రశ్నలు మరింత బలంగా వినిపిస్తున్నాయి.

## నిజాం కంటే శ్రీమంతుడు కావాలని దురాశ..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు దోచుకునేందుకే ఇలా చేశారు” అని సిఎం రేవంత్ మండిపడ్డారు.మహారాష్ట్రతో జరిగిన చర్చ ప్రాజెక్టు ఎత్తు గురించే అని సిఎం స్పష్టం చేశారు. ”ముంపు ప్రాంతం తగ్గుతుందనే ఎత్తు తగ్గించుకోవాలని మహారాష్ట్ర కోరింది. మేడిగడ్డ వద్దే కట్టాలని అప్పటికే కెసిఆర్, హరీశ్‌రావు నిర్ణయం తీసుకున్నారు. 2005లోనే ప్రాణహిత-చేవెళ్లను తుమ్మిడిహట్టి వద్ద కట్టాలని బిఆర్ఎస్ నేతలు కోరారు. కెసిఆర్‌కు నిజాం కంటే శ్రీమంతుడు కావాలనే దురాశా కలిగిందా? మేడిగడ్డ వద్దే ప్రాజెక్టు కట్టాలని సిఎం చెప్పారని కమిటీ సభ్యులు చెప్పారు. మీరు నియమించుకున్న ఇంజినీర్లు కూడా మేడిగడ్డ వద్ద కట్టవద్దన్నారు. రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ ఇచ్చిన నివేదికను కావాలనే తొక్కిపెట్టారు. అన్ని అంశాలను చీఫ్ ఇంజినీర్ హరిరామ్ స్పష్టంగా చెప్పారు” అని సిఎం పేర్కొన్నారు.తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చి రూ.లక్ష కోట్లు దోపిడి చేశారని సిఎం అన్నారు. “కాళేశ్వరం ప్రాజెక్టుపై సిడబ్ల్యూసి రాష్ట్రానికి అనేక లేఖలు రాసింది. ప్రతిపాదిత ప్రాజెక్టును మరోసారి చెక్ చేయాలని సిడబ్ల్యూసి చెప్పింది. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు వద్దని సిడబ్ల్యూసి చెప్పినా మరి ఎందుకు కట్టారు?” అని సిఎం గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు



## సినీపరిశ్రమ ముందుకు రావాలి

ప్రజా గొంతుక డెస్క్ ఇటీవల వరదలు సంభవించిన కామారెడ్డిలో తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీలు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ... వరదలు కామారెడ్డిని అతలాకుతలం చేశాయని చెప్పారు.కామారెడ్డిలో ఇంత జరుగుతుంటే బీజేపీ ఏం చేస్తుందని ప్రశ్నించారు. వరద బాధితులను ఆదుకునేందుకు సినీపరిశ్రమ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

## పాపన్నపేట బిజెపి అధ్యక్షుడు సంతోష్ చారి





ప్రజాగొంతుక( పాపన్నపేట ఆగస్టు 31)శనివారం బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ నరేంద్ర మోడీ మాతృమూర్తి పై అనుచితమైన అసభ్యకరమైన పదజాల ని ఉపయోగించి విమర్శించడం జరిగింది. ఆ దుశ్చర్యకు నిరసనగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు రాష్ట్ర బిజెపి శాఖ పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా పాపన్నపేట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అందరూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి తదుపరి వారు మాట్లాడుతూ అవినీతికి పర్యాయపదంగా ఉన్న కాంగ్రెస్ ఆ పార్టీ సంకర నేత అయిన రాహుల్ గాంధీ దేశానికి పట్టిన చీడపురుగుఅని భారతదేశ దరిద్రానికి కారకులని కాంగ్రెస్ నశించేటంతవరకు దేశానికి విముక్తి లేదని ఎంతో సుభిక్షంగా పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ని ఎదుర్కోలేక బీహార్ లో కూడా బిజెపి హవా నడుస్తుండంతో దాని జీర్ణించుకోలేని కుహనా లౌకికవాదులైన కాంగ్రెస్ నాయకులు అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తున్నారని ఈ విధంగా మరో మారు బిజెపి నాయకత్వం పైన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అయినా బిజెపి శ్రేణులు కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టే రోజులు ముందు ఉన్నాయని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ జిల్లా నాయకులు బి.కొండ రాములు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం నరేష్ సీనియర్ నాయకులు ఆకుల సుధాకర్ జి శంకరయ్య ప్రధాన కార్యదర్శులు లక్ష్మణరావు నాగభూషణం ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్ కె మల్లేశం కార్యదర్శులు నరసింహులు మోహన్ రావు పోచయ్య నాగరాజు సాయిబాబా సత్యం అనంతి దుర్గయ్య ఓబీసీ మచ్చ మండల అధ్యక్షులు వడ్ల బాగేష్ బీజేవైఎం మండల అధ్యక్షులు జగదీష్ ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు ప్రకాష్ నాయక్ మండల కోశాధికారి చంద్రయ్య భూత అధ్యక్షులు శ్రీనివాస్ గోపాల్ శ్రీకాంత్ రాజు కమ్మరి సిద్ధ రాములు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

వెంకటాపురం ఆగస్టు 31 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో భారతీయ జనతా రాష్ట్ర పార్టీ ఆదేశాల జిల్లా పార్టీ సూచనల మేరకు జిల్లా వెంకటాపురం మండలంలో భారతీయ జనతా పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షుడు రా మెల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ బీహార్ లోని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోడీ గారితో పాటు వారి మాతృమూర్తి స్వర్గీయ హిరాబిన్ మోడీ గారి మీద అసభ్యకరమైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. రాహుల్ గాంధీ గారు 11 ఏళ్లపాటు అధికారానికి దూరంగా ఉండటంతో అధికారం కావాలనే దురాశతో మతిభ్రమించి ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన మోడీ గారి తల్లి తన పిల్లలను ఈ దేశ సంస్కృతి సాంప్రదాయలకు అనుగుణంగా పెంచారు. అందుకే ఈరోజు నరేంద్ర మోడీ గారు పేదరికంలో జన్మించినప్పటికీ దేశ ప్రధానిగా ఎదిగారు అంటే వారి తల్లి నేర్పిన విలువలే. మనదేశంలో స్త్రీని దేవతగా కొలుస్తాం.అటువంటి సంస్కృతి ఉన్న ఈ దేశంలో ఒక దేశ ప్రధాని మాతృమూర్తి అది కూడా మరణించిన వారిపట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. కావున వెంటనే రాహుల్ గాంధీ గారు దేశానికి క్షమాపణ చెప్పాలి వెంకటాపురం మండల కమిటీ తరఫున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నోముల శ్రీ కిషన్ మండల సీనియర్ నాయకులు జల్లిగంపల లక్ష్మీపతి మండల ఉపాధ్యక్షురాలు జడ్పిటిసి ఎన్నికల ప్రబారి అంకాల దుర్గ మండల ఉపాధ్యక్షులు చిట్టెం ఈశ్వరరావు దళిత మోర్చా మాజీ మండల అధ్యక్షుడు కోకిల శ్రీను మండల నాయకులు రామెల్ల రాజు కుంజా నరేందర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నదిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ, ఈ రోజు ఉదయం 9 గంటలకు 48.00 అడుగులకు చేరి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రకటించారు. ప్రస్తుతం నదీ ప్రవాహం ద్వారా 11,44,645 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతున్నదని ఆయన తెలిపారు.ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో గోదావరి వరద ఉధృతి కొనసాగుతుందని పేర్కొన్న కలెక్టర్, ముంపు ముప్పు ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఇప్పటికే పునరావాస చర్యలు చేపట్టారని, అవసరమైతే మరిన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. ప్రజల కోసం తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలను ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు ముంపు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు.అదేవిధంగా, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగి స్నానం చేయరాదని, పడవ ప్రయాణాలు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు, చెరువులు, వాగులు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫీలు లేదా వీడియోల కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా యంత్రాంగం ప్రజలకు సులభంగా సహాయం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు క్రింది నంబర్లకు సంప్రదించవచ్చని సూచించారు.సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం %- 08743-232444వరదల కంట్రోల్ రూమ్ %- 7981219425జిల్లా కలెక్టర్ కార్యాలయం, పాల్వంచ %- 08744-241950ఐటీడీఏ కార్యాలయం, భద్రాచలం %- 7995268352ప్రజలందరూ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని కలెక్టర్ కోరారు. జిల్లా యంత్రాంగం 24 గంటలూ అప్రమత్తంగా పనిచేస్తూ, ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు.

## విఘ్నేశ్వర నవరాత్రిఉత్సవాలు



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ ఆగస్టు 31, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12డివిజన్ నందు గల అంబేద్కర్ నగర్ కాలనీ చౌరస్తాలో అంబేద్కర్ నగర్ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊరటి మహేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా అన్నదాన కార్యక్రమం శనివారం సాయంత్రం ఘనంగా చేయడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి న మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ కొత్త కిషోర్ గౌడ్, తోటకూర రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్, జెన్న రాజు, పొన్నం రవి గౌడ్, ఐలేష్ యాదవ్, రాసాల పృధ్వి, చిన్నం గణేష్, పడతం లోకేష్ లను అంబేద్కర్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో శాలువలతో సత్కరించడం జరిగినది. అనంతరం అన్నదాత ఉరాటి మహేష్ కుటుంబ సభ్యులు ,ఈ అన్నదాన కార్యక్రమం అంబేద్కర్ నగర్ కాలనీ కమిటీ కుటుంబ సభ్యులు కలిసి విజయవంతం చేయడమైనది. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంత విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు



## మాన్ కీ బాత్ కార్యక్రమంలో పల్లే మోహన్ రెడ్డి

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 31 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ పెగడపల్లి మండల కేంద్రాల్లో బీజేపీ అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈరోజు నరేంద్ర మోడీ గారి మన్ కి బాత్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అలాగే భారతదేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ గారి తల్లిని బీహార్ ఎన్నికల సభలో అనిచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని పెగడపల్లి మండల శాఖ పక్షాన డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి ప్రధాన కార్యదర్శి కొత్తూరు బాబు ఉపాధ్యక్షులు కోట మల్లేశం ఐటీ సెల్ నేదరసాయి మండల కార్యదర్శి కడారి జనార్ధన్ బీజేవైఎం మండల అధ్యక్షుడు జక్కుల హరీష్ సీనియర్ నాయకులు బల్కం కుమారస్వామి తడగొండ అంజన్న శక్తి కేంద్ర ఇంచార్జ్ కన్నం పవన్ కళ్యాణ్ పాలోజి శ్రీరామ్ శేపూరి సురేష్ బూత్ అధ్యక్షులు నిఖిల్ గౌడ్ రాజిరెడ్డి లక్ష్మీనారాయణ రాజశేఖర్ అంజన్న

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన

### తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి వీరారెడ్డి




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం వంగవీడు గ్రామంలో అయ్యప్ప సెంటర్ నందు గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని తాజా మాజీ గ్రామ సర్పంచ్ పద్మావతి వీరారెడ్డి ప్రారంభించి స్వయంగా తాను రక్తదానం చేయటం జరిగింది. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి గణేష్ ఉత్సవ కమిటీ వారు ధన్యవాదాలు తెలియజేశారు. కమిటీ సభ్యులు పంది మహేష్ మూడ్ గోపి మూడ్ యశ్వంత్ మట్ట చిన్న గోపి మట్ట పెద్ద గోపి గుడిద స్వామి మూడ్ తరుణ్ సాయి గుడిద శశి గుడిద నాగరాజు మూడ్ హనుమ పి రామకృష్ణ గణేష్ ఆంజనేయులు పి మురళి



## గణేష్ ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

నిజాంపేట్ ఆగస్టు 31 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ గ్రామంలో నారాయణరెడ్డి కాలనీ, రీసినా స్కై బాచుపల్లి, మారుతి ఎలైట్ లో ఏర్పాటు చేసిన పలు వినాయకుని పూజ కార్యక్రమంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ నరసింహారెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, ఏ మధు రెడ్డి, సత్తిరెడ్డి, జైపాల్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, వర్మ రాజు, రమణారెడ్డి, విజయ్, వరుణ్ శర్మ, కృష్ణారెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రావు, మాలాద్రి, ప్రవీణ్, అప్పిరెడ్డి, ఫంగ శ్రీనివాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




## నవవిధ రూపాలలో అద్భుతమైన గణనాధుని పూజ



ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 31/ భద్రాద్రి కొత్తగూడెం చుంచుపల్లి మండలం, గ్రామపంచాయతీ లోని ధన్బాద్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. భక్తజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజిస్తున్నారు. ప్రతి రోజు ఒక ప్రత్యేకమైన అలంకరణతో, ఒక ప్రత్యేక రూపంలో గణపతి పూజలు అందుకుంటున్నారు. ఐదవ రోజు పూజలకు ఒక ప్రత్యేకత ఉంది, ఈ రోజు గణపతి యొక్క నవవిధ రూపాలలో ఒక రూపాన్ని ఆరాధిస్తారు. ఈ రోజు పూజలు మరింత వైభవంగా జరిగాయి.ఐదవ రోజు గణపతి నవరాత్రులలో పూజా విధానం చాలా ప్రత్యేకమైనది. ఈ రోజు, గణనాధుడిని 'కృష్ణ పింగళ గణపతి' రూపంలో కొలుస్తారు. ఈ రూపాన్ని ఆరాధించడం వల్ల జీవితంలో ఉన్న అడ్డంకులు, కష్టాలు తొలగిపోతాయని భక్తుల : ఉదయం స్నానానంతరం, భక్తులు ఆలయాలకు, పండాలలకు వెళ్లి వినాయకుడికి పంచామృత అభిషేకం చేస్తారు. పాలు, పెరుగు, నెయ్యి, తేనె, మరియు చక్కెరలతో అభిషేకం చేయడం వల్ల సకల దోషాలు నివృత్తి అవుతాయని నమ్ముతారు. అభిషేకం తరువాత, వినాయకుడిని 'కృష్ణ పింగళ' రూపంలో అలంకరిస్తారు. దీనిలో నల్లని లేదా లేత గోధుమ రంగు వస్త్రాలు, నల్ల గన్నేరు పువ్వులు, మందార పూలతో అలంకరిస్తారు. ఈ రోజు ప్రత్యేకంగా 21 రకాల పత్రాలతో పూజ చేయడం చాలా శుభప్రదం. మారేడు, జమ్మి, ఉత్తరేణి, రేగు, మొదలైన ఆకులతో పూజ చేస్తారు. ఐదవ రోజు గణపతికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పిస్తారు. ప్రత్యేకంగా నువ్వుల ఉండలు, అటుకుల పాయసం, లడ్డులు, వడలు, మరియు కొబ్బరి ఉండలు నైవేద్యంగా పెడతారు. ఈ నైవేద్యాలను సమర్పించడం ద్వారా గణపతి అనుగ్రహం : పూజానంతరం, భక్తులు గణపతి స్తోత్రాలను, గణపతి సహస్రనామాలను పారాయణం చేస్తారు. భజనలు, కీర్తనలు, మరియు ప్రవచనాలతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది.పూజా కార్యక్రమాలతో పాటు, కొన్ని చోట్ల సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. పేదలకు అన్నదానం, వస్త్రదానం, మరియు విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఇలాంటి కార్యక్రమాలు ఉత్సవాలకు మరింత పవిత్రతను చేకూర్చాయి.ఐదవ రోజు పూజలు అసంఖ్యాక భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా, ఆధ్యాత్మికంగా జరిగాయి. భక్తులు తమ ఆశీర్వాదం కోసం గణనాధుడిని కోరుతూ, తమ భక్తిని చాటుకున్నారు. ఈ పూజ కార్యక్రమంలో ధన్బాద్ మహిళలు యువకులు యువకులు చిన్న పిల్లలు ముసలివారు సైతం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న కొర్ర కిషన్ నాయక్




ప్రజా గొంతుక ఆగస్టు 31 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్లగొండశ్రీ విఘ్నేశ్వర ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎక్సలిసివే వరల్డ్ బుక్ అవార్డులు సమాజంలో సమాచార హక్కు చట్టం పై ప్రజలు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం మరింత పెరిగిందని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. హైదరాబాదులో శనివారం నాడు సుందరయ్య విజ్ఞాన కళాభవన్లో శ్రీ విఘ్నేశ్వర ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ అడిషనల్ డీసీపీ తేజావత్ రామదాసు సినీ హీరోలు సినీ ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండలం కొత్త తండా కు చెందిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ చేసిన సేవలను గుర్తించి బ్రహ్మాండ సినిమా హీరో చేతుల మీదుగా ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 అవార్డును అందుకోవడం జరిగింది. సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజల కోసమే రూపొందించబడిన ఆర్టిఐ పై ప్రజలలో మరింత మేలుకొలుపును పెంపొందించే దిశగా ముందుకు వెళుతున్న క్రమంలో ఇలాంటి అవార్డు ను అందించడం శుభ తరుణమని వారన్నారు. అవార్డు అందుకోవడంతోపాటు మరింత బాధ్యత పెరిగిందని ప్రజలు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టంలో ప్రశ్నించే అధికారం ఉందని ప్రజలు ప్రభుత్వ అధికారులు పనితీరులోనీ ప్రజల స్వంతమైన చట్టపరమైన అంశాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. రానున్న రోజులలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అవగాహన కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నామని ప్రజలు సమాజం పట్ల బాధ్యత కలిగిన యువకులు ముందుకు రావాలని వారు తెలిపారు..

## కాజీపేటలో ఏకదంతాయ యూత్ ఆధ్వర్యంలో కుంకుమపూజ



ప్రజా గొంతుక న్యూస్ కాజీపేట మండల ప్రతినిధి మహేందర్ రెడ్డి:హనుమకొండ జిల్లా కాజీపేట మండలం 63వ డివిజన్ వివేకానంద కాలనీలో ఏకదంతాయ యూత్ ఆధ్వర్యంలో కుంకుమపూజ కార్యక్రమం శనివారం రోజు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారుఉత్సవ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు యువత పెద్దలు పెద్ద ఎత్తున హాజరయ్యారు ప్రత్యేకంగా స్త్రీలు సంప్రదాయ బట్టలు ధరించి భక్తి నమ్మకాలతో వినాయకుడి ముందు దీపాలు వెలిగించి కుంకుమపూజలో పాల్గొన్నారు వినాయకుడి ఆశీస్సులు అందుకుని కుటుంబ సుఖశాంతులు అభివృద్ధి కలగాలని ప్రార్థించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి సీనియర్ నాయకురాలు అనిత రెడ్డి పాల్గొని భక్తులకు అభినందనలు తెలియజేశారు యువత పెద్ద ఎత్తున సహకరించి కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూసారు కాలనీవాసులు మాట్లాడుతూ ఏకదంతాయ యూత్ తరచూ సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కాలనీలో సౌహార్ద వాతావరణాన్ని కొనసాగిస్తున్నారని ఈ కుంకుమపూజ కూడా అందులో భాగమేనని పేర్కొన్నారు పూజ అనంతరం నిర్వాహకులు పాల్గొన్న మహిళలకు తాంబూలం ప్రసాదం పంపిణీ చేశారు స్థానికులు కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఇలాంటి పూజలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంలో తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు....



## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 31:మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల అధికార యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో జరిగిన దురదృష్టకర సంఘటన భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి తల్లి పైన అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడినందుకు నిరసనగా బిజెపి శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చిత్రపటాన్ని దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెద్దపులి రవి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండలరావు,జిల్లా కార్యదర్శి ఎరుకల బిక్షపతి గార సీనియర్ నాయకులు నర్సారెడ్డి మండల ఉపాధ్యక్షులు వినోద్ సీనియర్ నాయకులు బొద్దుల శ్రీనివాస్ గౌడ్ గులాయ్యగారి శ్రీనివాస్ షాదుల్లా మరియు ఎస్టి మోర్చా అధ్యక్షులు భాస్కర్ బూత్ అధ్యక్షులు రాజు, శివశంకర్ ప్రభు,సీనియర్ నాయకులు నర్సింలు,కొండలరావు, గంగాధర్,నరహరి, చాకలి చరణ్ గౌతమ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గణనాథుడు పూజల్లో పాల్గొన్న...

-గద్వాల జిల్లా జెన్కో సబ్ ఇంజనీర్ సద్దలోని పల్లి గ్రామానికి చెందిన పోతుల హరికృష్ణ,



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో నేడు గణనాథుడు పూజల్లో గద్వాల జిల్లా జెన్కో సబ్ ఇంజనీర్ సద్దలోని పల్లి గ్రామానికి చెందిన పోతుల హరికృష్ణ వాళ్ళ సతీమణి శ్వేత వారి తమ్ముడు పోతుల మురళి వాళ్ల సతి మణి రాధ దంపతులు స్వామి పూజలో సంప్రదాయకంగా పళ్ళు పూలు గుం డ్రాల పాశం కొబ్బరి టెంకాయలు గణనాథుడు కి సమర్పించి ముక్కు చెల్లించుకున్నారు.

## మహేశ్వరం గడ్డపై సేవాదళ్ జెండా ఆవిష్కరణ

టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చెల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సేవాదళ్ జెండా ఆవిష్కరణ



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో సేవా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నరసింహారెడ్డి మరియు మహేశ్వరం నియోజకవర్గం పిసిసి సభ్యులు సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సేవాదళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమాకాంత్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి సేవాదళ్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు చెంపంగి మల్లేష్ తోపాటు సుధాకర్ అశోక్ అంజయ్య కాకి ఈశ్వర్ రాజు నాయక్ గొల్లూరు రాజు సోషల్ మీడియా మహేశ్వరం ఎర్ర నవీన్ కుమార్ దయాకర్ లాజర్ సుభాష్ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం01 సెప్టెంబర్2025



## స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా ఓటర్ లిస్టు జాబితా తయారీ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 31: మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో గ్రామపంచాయతీ ఓటర్ లిస్ట్ మరియు పోలింగ్ స్టేషన్ల అభ్యంతరాలపై మండల ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## గణనాథుడు పూజా

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 ( ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లాగద్వాల పట్టణం 2వ వార్డులో బసవన్న చౌరస్తాలో చత్రపతి సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు పూజా కార్యక్రమం సాంప్రదాయకంగా పూలు పళ్లు గుండ్రాల పాశం కొబ్బరి టెంకాయలు ఇచ్చి మొక్కలు చెల్లించుకున్నారు. అనం తరం అన్ని దానాల కన్నా అన్న దానం గొప్ప అని భావించి అలాగే సుంద రకాండ రామాయణంలో భాగంగా గణనాథుడు పూజ సందర్భంగా తోలుబొమ్మలాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## వినాయక పూజా కార్యక్రమంలో

పాల్గొన్న రాష్ట్ర మున్నూరు కాపు ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు పటేల్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 31:మెదక్ జిల్లా. శివంపేట మండల మున్నూరుకాపు సమాజాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కల్లూరి హనుమంత్ రావు శివంపేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు శివంపేట మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి, స్వయంగా గణపతి బాపాకి పూజలు నిర్వహించారు.సంఘ సభ్యులు, యువత, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హనుమంత్ రావు గారికి ఘన స్వాగతం పలికారు.

## బోనకల్ స్టడీ సర్కిల్లో పాఠం బోధిస్తున్న పొన్నం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన స్టడీ సర్కిల్లో పార్టీ ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు సీతారాం ఏచూరి సంస్మరణం మరియు గణపతి నవరాత్రి ఉత్సవాల సంబంధించిన పాఠాన్ని బోధించారు. భారత దేశంలోని ప్రతి కమ్యూనిస్టు హృదయాలలో నిలిచిన మేధావి, తత్వవేత్త, ఉద్యమాల కెరటం కమ్యూనిస్టు సమాజాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి దిక్సూచి లాంటివాడు సీతారాం ఏచూరి అని ఆయన మన నుంచి భౌతికంగా దూరమైన ఆయన ఆశయాలు ప్రతి కమ్యూనిస్టుకి మార్గదర్శకాలని జాతీయ కార్యదర్శిగా ఉంటూ సెప్టెంబర్ 12 2024న మరణించారని ఏచూరి చేసిన ఉద్యమాల గురించి వివరించారు.గణపతి బప్పా మోరియా అనే పేరు గణపతికి ఎలా వచ్చిందో తెలియజేశారు. ఈ స్టడీ సర్కిల్లో పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ జిల్లా రాజకీయ విద్య విభాగం నాయకులు పల్లా కొండలరావు మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత గుగులోతు నరేష్ కూచిపూడి మురళి పిల్లలమర్రి వెంకట అప్పారావు పార్టీ నాయకులు చలమల హరికిషన్ రావు బొప్పాల రమేష్ బూర్గుల అప్పచారి గండు సైదులు చేపూరి వెంకటేశ్వర్లు బోయినపల్లి వీరబాబు బోయినపల్లి పున్నయ్య కుక్కల కోటేశ్వరరావు ఎస్.కె షీలార్ ఉప్పర శ్రీను ఏసుపోగు బాబు పెద్దప్రోలు కోటేశ్వరరావు పెద్ద రామారావు బిల్లా విశ్వనాథం కోటపర్తి నాగేశ్వరరావు చెరుకుపల్లి బాబు వై కృష్ణ హాజరయ్యారు.



## నిజాయితీ నిబద్ధత కలిగిన సీనియర్ కార్యకర్త గద్దల కోటయ్య

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర : తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త గద్దల కోటయ్య 70)అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.కోటయ్య మృతి చెంగారన్న వార్త తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటు జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కోటయ్య పార్దేవదేహాన్ని సందర్శించి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.నీతి నిజాయితీలు కరువైన ఈ రోజుల్లో గత 40 సంవత్సరాలుగా ఒకే పార్టీని నమ్ముకొని కోటయ్య పార్టీకి అందించిన సేవలను రామనాథం కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న రోజు పార్టీ పక్షాన కోటయ్య ప్రజలకు సేవ చేశారని సమాజ కోసం ఇంకా ఎంతో సేవ చేయాల్సి ఉన్న కోటయ్య మన మధ్యన లేకపోవడం బాధాకరం అన్నారు.తెలుగుదేశం పార్టీ అంటే ఆయనకు ఎక్కడా లేని అభిమానం అన్నారు.నేటి నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కోటయ్య కుటుంబానికి సానుభూతిని తెలిపారు.నివాళులర్పించిన వారిలో టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు గద్దల ప్రకాష్ రావు గద్దల వెంకటేశ్వర్లు గద్దల ఏసోబు తదితరులు ఉన్నారు.



## గణేష్ నగర్ కాలనీలో అన్న సంతర్పణ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మునిసిపల్ కేంద్రం లో గణేష్ నగర్ 4 కాలనీ లో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద అంగరంగ వైభవం గా అన్న సంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అధ్యక్షులు మన్నే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతు మా కాలనీ లో గత పదిహేను సంవత్సరాలు గా గణేష్ వేడుకలు నిర్వహిస్తున్నామని, మా కాలనీ లో స్వంతం గా మా స్వంత నిధులతో మట్టి రోడ్ లు ఏర్పాటు చేసుకున్నామని భవిష్యత్తు లో మా అసోసియేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక మాజీ కౌన్సిలర్ సందగల్ల విజయ సతీష్ గౌడ్,ఊడుగు రమేష్ గౌడ్, గౌరవ సలహా దారులు కంచర్ల హార్సవర్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చిన్నబోయిన శ్రీనివాస్, కోశాధికారి సరకంటి బుజంగ రెడ్డి, మంగలారాం రాంరెడ్డి, చేపూరి వెంకటేష్,మెట్టు ప్రశాంత్, దాసోజు వెంకటాచారీ, బ్రహ్మానంద రెడ్డి, దేవరకొండ వచ్చాసపతి, లక్ష్మయ్య, సందీప్, ప్రవీణ్, కంచర్ల సరిత, వరకాల రేణుక, మన్నే అనురాధ, చేపూరి కవిత, బొబ్బల జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్



బిఎస్పి రాష్ట్ర అధ్యక్షునిగా ఇబ్రాం శేఖర్ టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. జర్నలిస్టులు.. వై యాదగిరి, మహేష్ గౌడ్, శుభాకాంక్షలు తెలియజేశారు

((ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ కు చెందిన ఇబ్రాం శేఖర్ ను టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. సీనియర్ జర్నలిస్టులు వై యాదగిరి మరియు మహేష్ గౌడ్, బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా... మహేశ్వరం నియోజకవర్గం నుంచి బాలాపూర్ మండల నివాసి శేఖర్ ని... మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



## సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం కమిటీ ఎన్నికలు

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 31/ భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం కొత్తగూడెం ఏరియా కమిటీ ఎన్నికలు శనివారం రాత్రి స్థానిక పి.వి.కె. 5 మైన్ గని ఆవరణలో ఘనంగా నిర్వహించబడ్డాయి. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ళ రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య కృష్ణమూర్తి నాయకత్వంలో జరిగిన ఈ ఎన్నికల్లో కాక నరసింహ అధ్యక్షుడిగా, వాంకుడోత్ సీతారాం ప్రధాన కార్యదర్శిగా, ధరావత్ నాగేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎన్నికయ్యారు.ఎన్నికలకు కేంద్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ సాయి పవన్ అధ్యక్షత వహించగా, సంఘం సలహాదారు మాలోత్ మాణిక్రామ్ పర్యవేక్షకుడిగా వ్యవహరించారు. ఇతర పదవులకు వైస్ ప్రెసిడెంట్లుగా హుస్సేన్, చందులాల్, అనిల్, శ్రీరాంబీ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సందీప్, సుమన్గారు, పూల్సింగ్, సంతోష్బీ జాయింట్ సెక్రటరీలుగా సంజీవ్ , జే. శ్రీనివాస్, శివాజీబీ కోశాధికారిగా వీరన్న, ఉప కోశాధికారిగా అఖిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కొత్తగూడెం ఏరియాలోని గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మూడు సంవత్సరాల పాటు కృషి చేస్తారని రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ళ రమేష్, ప్రధాన కార్యదర్శి భూక్య కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎస్.టీ. బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ, యాక్టింగ్లో గిరిజన ఉద్యోగులకు ప్రాధాన్యత, క్వార్టర్ కౌన్సిలింగ్లో గిరిజన కార్మికులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గోళ్ళ రమేష్ (డీజీఎమ్, రాష్ట్ర అధ్యక్షుడు), భూక్య కృష్ణమూర్తి (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), బానోత్ సాయి పవన్ (రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్), మాలోత్ మాణిక్రామ్ (సలహాదారు) సహా సంఘం సభ్యులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్లపై సంచలన నిర్ణయం. తోటపల్లి రమణ నాయి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల కోటా పరిమితి (50% సీలింగ్) ఎత్తివేస్తూ, బీసీ వర్గాలకు అధిక ప్రాతినిధ్యం కల్పించేందుకు కేబినెట్లో సవరణలు చేపట్టే అవకాశముందని సమాచారం.ఈ క్రమంలో 42% బీసీ రిజర్వేషన్ అమలు చేయడానికి ప్రత్యేక జీవో జారీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. అలాగే, పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 286(ఎ)లో సవరణలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా బీసీ వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక రిజర్వేషన్లు లభించనున్నాయి.ప్రభుత్వం రూపొందిస్తున్న చట్ట సవరణ బిల్లు ద్వారా, దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న 50% రిజర్వేషన్ పరిమితిని సడలించే మార్గం సుగమం కానుంది. దీనితో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా బీసీ మండల అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ"బీసీ రిజర్వేషన్లపై తీసుకున్న ఈ సంచలనాత్మక నిర్ణయానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను.ఈ సవరణల ద్వారా వెనుకబడిన వర్గాల సామాజిక,




## బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ఇటీవల కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల అధికార యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా జరిగిన దురదృష్టకర సంఘటన భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడినారు కావున చౌటుప్పల్ మండల బీజేపీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు డా నాగం వర్షిత్ రెడ్డి గారు మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్,జిల్లా ఉపాఅధ్యక్షుడు శగ చంద్ర శేఖర్ రెడ్డి,దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఉడుగు యాదయ్య గౌడ్ ఉడుగు వెంకటేశం గౌడ్,కట్ట కృష్ణ, పొట్టబతిని బాలరత్నం గోషక పురుషోత్తం లాగ్గోని పాండు దిండు భాస్కర్ గౌడ్ పబ్బతి శేఖర్ గౌడ్, ఎల్లంకి పాండు గౌడ్ చౌట దేవేందర్ గౌడ్ పందుల శరత్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మరోసారి నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తిరువూరు నుండి మధిర కు వస్తున్న బస్సు లో ఒక ప్రయాణికురాలు పేరు షేక్. నజీర్ ఖాజీపురం గ్రామం వాస్తవ్యులుతిరువూరు నుండిమధిర కు ప్రయాణం చేస్తూ తను కూర్చున్న సీట్ లో అత్యంత విలువైన డాక్యూమెంట్స్ మర్చిపోయి బస్సు ను ఖాజీపురం లో దిగి వెళ్ళినారు .బస్సు మధిర బస్టాండ్ కి వెళ్ళిన తర్వాత బస్సు లో డాక్యుమెంట్ ను గమనించిన బస్సు కండక్టర్ అయిన సరోజినీ మధిర బస్టాండ్ కంట్రోలర్ అయినా యం ఆర్ సి రావు (రామచంద్ర రావు) మరియు ట్రాఫిక్ ఇంచార్జ్ బి. వి ఎల్ ఎల్ ఓ సహాయం తో సదరు ప్రయాణికురాలకి విలువైన తన డాక్యూమెంట్స్ ను అప్పగించడం జరిగింది.పోయిన డాక్యూమెంట్స్ తిరిగి అందజేసినందుకు డ్రైవర్ మరియు కండక్టర్ కి మధిర డిపో గౌరవ మేనేజర్ డి.శంకర్రావుకిఈ సందర్బంగా సదరు ప్రయాణికురాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది



# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షునిగా ఇబ్రాం శేఖర్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ కు చెందిన ఇబ్రామ్ శేఖర్ ను బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి వరించింది దాదాపు 15 సంవత్సరాలుగా ఆయన బిఎస్పీలో అంకితభావంతో పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలను బహుజనుల్లోకి తీసుకెళ్తూ గుర్తింపు పొందారు అంతకుముందు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలోనూ కీలకంగా పాల్గొన్నారు బి ఎస్ పి ప్రస్తా అధ్యక్షుడు ప్రభాకర్ ఇటీవల రాజీనామా చేయడంతో ఇబ్రామ్ శేఖర్ కు పార్టీ పగ్గాలు అప్పగిస్తున్నట్టు బి ఎస్ పి అధినేత్రి మాయవతి నిర్ణయం తీసుకున్నారు



# గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదలు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ 18 వ వార్డు వార్డులో గణేష్ ఉత్సవ కమిటీ నందు ఆదివారం రోజు అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా చేతుల మీదుగా ప్రారంభించారు కామ్ శెట్టి శైలజ భాస్కర్ మాట్లాడుతూ అన్ని దానాల కల్లా అన్నదానం మహాదానంగా మరియు మా చేతుల మీదుగా అన్నప్రసాదం పంపిణీ చేయుట మా పూర్వజన్మ సుకృతం అని అన్నారు అనంతరం గణనాధునికి ఘనంగా పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహం దాత మరియు ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొజ్జగిరి మార్తమ్మ మాజీ వార్డు సభ్యులు కాసోజు గోవర్ధన చారి బొజ్జ రాజు నరేష్ కామాదుల పోషకాలు బొజ్జవ్ శివ మహేష్ నాగార్జున కాసోజు మధు కుమార్ ఓట్స్ రాజు వల్లందాస్ యోగేష్ తదితరులు మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు



# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భారతీయ జనతా పార్టీ చర్ల మండలంలో ప్రధాన రహదారి పై రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని చర్ల మండల అధ్యక్షుడు.నూపా రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.నరేంద్ర మోడీ తల్లిని దూషించిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి.అని రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను చర్ల అంబేద్కర్ సెంటర్లో దగ్ధం చేయడం జరిగినది రాహుల్ గాంధీ వ్యాఖ్యలు కేవలం నరేంద్ర మోడీ తల్లిని మాత్రమే కాదు ఇది అందరి తల్లుల్ని అవమానించినట్లే గా భావిస్తున్నారు.ఇది దేశంలో అందరు మహిళల నీ కించపరచడమే రాహుల్ వ్యాఖ్యలు మహిళలకు పట్ల ఆయనకి ఉన్న గౌరవం తెలియజేస్తుంది రాజకీయంగా మోడీజీని ఎదుర్కొనలేక చౌకుబారు వ్యాఖ్యలు మోడీజీ తల్లిని దూషించే నీచ స్థాయికి దిగజారిన రాహుల్ గాంధీ తక్షణమే మోడీజీకి మహిళలకి క్షమాపణ చెప్పాలని లేని యెడల మహిళలు ఎక్కడ రాహుల్ గాంధీని దేశంలో తిరగనివ్వరని హెచ్చరిస్తున్నాం.ఆయనకు భయపడే ప్రసక్తే లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాన్ని ఎండగడతాం రాహుల్ క్షమాపణ చెప్పేవరకు పోరాటం ఆగదు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గునురి రమణ ప్రధాన కార్యదర్శి ఇర్ప సుబ్బారావు మండల ఉపాధ్యక్షులు గంజి వెంకట్రావు, కార్యదర్శులు కుప్ప మాధవరావు. ముత్తారపు శ్రీనివాస్ చారి.చింతూరి విశ్వనాథం,ప్రవీణ్,సంతోష్,బాబి, తదితరులు పాల్గొనడం జరిగినది.



# గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు

ప్రజాగొంతుక /కేసముద్రం/ ఆగస్టు/ 31 కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని సందర్శించి గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన లికేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావుమహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,పోలేపాక నాగరాజు,టిపిపిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, మార్కండేయ జిల్లా గుడి చైర్మన్ వీరన్న, సిద్దార్థ,మెతుకు భాస్కర్,సామల నరసయ్య, లక్ష్మీనారాయణ, మామిడాల శ్రీనివాస్, కుమార్, సామల వెంకటేశ్వర్లు,బతుల వెంకన్న,సామల ఉపేందర్,పరమకుషం శ్రీహరి, తదితరులు ఉన్నారు...

# విఘ్నేశ్వరుని సేవలో నెమలి కుమార్



ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం నందుగల మల్లాపూర్ డివిజన్లోని వివిధ కాలనీలో నిర్వహిస్తున్నగణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పలు కాలనీలకు ముఖ్యఅతిథిగా నెమలి అనిల్ కుమార్ తో పాటు ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి ను పాల్గొని నాగ లక్ష్మి నగర్,హెచ్ బి కాలనీ, ఓల్డ్ మల్లాపూర్ ఎస్సీ బస్తి ,మర్రిగూడెం, మల్లాపూర్ మెయిన్ రోడ్ ఎస్ ఎల్ ఎం ఎస్ ఫంక్షన్ హాల్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అనంతరం తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగినది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో మీ కుటుంబాలన్నీ కూడా సుఖశాంతులతో ఆనందంతో రంగుల మయం కావాలని కోరుకుంటున్నాను అన్నారు. అనంతరం గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ తో కలిసి వివిధ కాలనీలో పాల్గొని అన్నదాన కార్యక్రమము వివిధ కాలనీల అధ్యక్షులు కార్యదర్శులు కాలనీవాసులతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది



# భక్తులకు అన్న ప్రసాదాలు అందజేసిన పబ్బు వినోద్ పూజ దంపతులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పకచౌటుప్పల్ మున్సిపాలిటీ హనుమాన్ నగర్ లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం రోజు పబ్బు రవీందర్ గౌడ్ ధనమ్మ దంపతుల కుమారుడు పబ్బు వినోద్ పూజ దంపతులు అన్న ప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వచ్చి వారి చేతుల మీదుగా అన్నప్రసాదాలు ప్రారంభించారు చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న మరియు అన్నదానం చేసిన అన్నదాతలను అభినందించాడు ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అధ్యక్షుడు తడక అమర్ ఆకుల ఇంద్రసేనారెడ్డి 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్క ర్బొద్దు శ్రీనివాస్ రెడ్డికి గిర్కాటి నిరంజన్ గౌడ్ సప్పిడి శ్రీనివాసరెడ్డి కాసోజు గోవర్ధన చారి విగ్రహం దాత ఉడుత శ్రీశైలం దంపతులు ఉడుత శ్రీకాంత్ పిల్లలమర్రి చంద్రమౌళి కాసోజు లింగాచారి కాసోజు మధు తాడూరి పరమేశ కంచర్ల గోవర్ధన్ రెడ్డి మెట్టు రామచంద్రారెడ్డి పబ్బు సాయికుమార్ పబ్బు నిహాన్ పబ్బు రుద్విక్ గౌడ్ సోను రాజు యోగి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# చెప్పేది ఒకటి చేసేది మరొకటి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండల కేంద్రంలో ఈరోజు సోమపోగు శ్యాంసుందర్ స్వేరో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెబుతున్న కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా చేస్తానని చెబుతున్నారు ఈ రెండేళ్ల పాలనలో ఎంతమంది మహిళలను కోటీశ్వరులుగా చేశారు. అందులో ఎస్సీ, ఎస్టీ బీసీలు ఎంతమంది అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రభుత్వం ఇస్తున్న కాంట్రాక్టర్లు ఎంతమంది బీసీ ఎస్సీ ఎస్టీలకు కేటాయించారుప్రస్తుతం గురుకులాలో ఉన్న కాంట్రాక్ట్ పద్ధతిని తీసేస్తూపెద్ద పెద్ద ఆధిపత్య వర్గాలకే కాంట్రాక్టులు ఒప్ప చెప్పటము ఇది సామాజిక న్యాయం అవుతుందా...? మీరు చెబుతున్న పేదల పొట్ట కొడుతూ బడా బాబులకు ఒప్పుజెప్పటం సామాజిక న్యాయం అవుతుందా...?1) ఇండియా కూటమి నుండి ఉపరాష్ట్రపతిగా రెడ్డి సామాజిక వర్గం నుండి ప్రపోజ్ చేశారు, బీసీ ఎస్సీ ఎస్టీ నుండి లేరా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.2) కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఆచరించడం లేదు..ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా అని కులగణన సిద్ధాంతం చెబుతుంది..అలాంటప్పుడు తెలంగాణలో



మెజార్టీ ప్రజలైన బహుజనులకు బీసీ ఎస్సీ ఎస్టీలకు మెజార్టీగా కేబినెట్ మంత్రి పదవులు ఇవ్వాలి..3) తెలంగాణలో కార్పొరేషన్ చైర్మన్ పదవులలో మెజార్టీగా రెడ్డి సామాజిక వర్గం నుండే ఉన్నారు.. బీసీ ఎస్సీ ఎస్టీలకు వాటా ఎక్కడ? చెప్పేది ఒకటి, ఆచరించేది ఒకటి.4) బీసీ ఎస్సీ ఎస్టీలు చదువుకునే ప్రభుత్వ విద్యా వ్యవస్థకు కేవలం 7 నుంచి 8 శాతం బడ్జెట్ కేటాయించి తీవ్ర అన్యాయం చేస్తున్నారు..కార్పొరేట్ విద్యావ్యవస్థ పై ప్రభుత్వ నియంత్రణ లేకుండా పెంచి పోషిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ చెబుతున్న భారత రాజ్యాంగ న్యాయ సూత్రాలను ఎక్కడ అమలు చేస్తున్నారు.5) ప్రభుత్వ వైద్య వ్యవస్థకు నాలుగు శాతం బడ్జెట్ కేటాయించి, బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు.6) 42 శాతం బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్లో చట్టం చేసి, 9వ షెడ్యూల్ ద్వారా రక్షణ కల్పించడం కోసం నిరంతర పోరాటం చేయకుండా, బీసీ వాదంతో బిసి ప్రజలను మభ్యపెడుతున్నారు..7) 50 సంవత్సరాలకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీ ఎస్సీ ఎస్టీలను ఒక్కరిని కూడా ప్రధాని చేయలేకపోయింది.ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ అధ్యక్షులు సోమపోగు శ్యామ్ సుందర్ స్వేరోఉపాధ్యక్షులు కన్నెపోగు రాజేష్ స్వేరో,ఖమ్మం జిల్లా స్వేరోస్ కమిటీ ఈసీ మెంబర్ మోదుగు శివాజీ స్వేరో మండల స్వేరో నాయకులు కొమ్ము రవి స్వేరో తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం01 సెప్టెంబర్2025

# నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం





జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 31 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విశ్రాంత లేబర్ అధికారి శ్రీ. పులి గోవర్ధన్ పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. దేశానికి అంబేద్కర్ గారు దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.ఈ సందర్బంగా పైలి గోవర్ధన్ మాట్లాడుతూ దేశంలో అంబేద్కర్ గారు దేశంలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్స్ కల్పించి సమగ్ర సమతుల్యం ఏర్పారిచారని కొనియాడారు. చరిత్రలో గమనిస్తే ఛత్రపతి శివరాజ్ మహారాజ్ లౌకిక రాజ్య స్థాపనకు కృషి చేసారని అన్నారు. అన్ని మతాలను ఆదరించి తన రాజ్యంలో గొప్ప సంప్రదాయం కొనసాగించారన్నారు. వారి ముని మనవడు శ్రీ. సాహుజీ మహారాజ్ గారు 1902 సంవత్సర%శీ%లో తన ఆస్థానంలో బడుగు బలహీన వర్గాలకు ఉద్యోగాల్లో స్థానం కలిపించారు. అలా రిజర్వేషన్స్ కోసం పునాది వేసిన వారీగా చెప్పుకోవాలి అని అన్నారు. ఆయన ఆర్థిక చేయూతతో అంబేద్కర్ గారు విదేశాల్లో చదువుకుని మేధావి అయ్యారు. అలా సాహుమహారాజ్ గారి రిజర్వేషన్స్ ఖ్యాతిని స్మరించుకొని మాన్యశ్రీ. కాన్షిరాం గారు శతజయంతి ఉత్సవం నిర్వించారని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్న నల్ల శ్యామ్ గారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో మద్దెల నారాయణ, కాయితి శ్రీనివాస్, కంటె అంజయ్య, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, తక్కళ్ల దేవయ్య ఎడిటర్ మట్టిపూలు పత్రిక, బొట్ల విజయ్ రతన్, నల్ల సురేష్, సంకె మహేః, దాసరి లచ్చయ్య, బొల్లం ప్రభాకర్, బొల్లం రమేష్, కాయితీ కిషన్, దాసండ్ల కమలాకర్, మ్యాదరి శ్రీహరి, పలిగిరి రాజేందర్,సుంకరిపెల్లి అశోక్,మద్రిపెల్లి శ్రీనివాస్ విజన్ ఆంధ్ర జిల్లా స్థాపర్,తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

### వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర

# మున్నూరు కాపు ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు పటేల్.





శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 31:మెదక్ జిల్లా. శివంపేట మండల మున్నూరుకాపు సమాజాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కల్లూరి హనుమంత్ రావు శివంపేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు శివంపేట మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి, స్వయంగా గణపతి మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంఘ సభ్యులు, యువత, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర మున్నారు కాపు సంఘం ఉపాధ్యక్షులు హనుమంత్ రావు గారికి ఘన స్వాగతం పలికారు.





# విఘ్నాలు తొలగి అందరికి శుభాలు కలగాలి

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ 37వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జీ అనంతుల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు31) సూర్యాపేట:విఘ్నాలు తొలగి గణనాథుని ఆశీస్సులతో అందరికి శుభాలు కలగాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని అలంకార్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద గణేశుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపతి హెూమం, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అనంతరం అనంతరం37 వ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ అనంతుల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమము లో పాల్గొని మాట్లాడారు.ఆది దేవుడుగా భావించే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు కుల మతాలకు అతీతంగా జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. గత పది సంవత్సరాలుగా గణేష్ నిమజ్జనం ను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లీశ్వరి ,మొరిశెట్టి శ్రీనివాస్ నవరాత్రి ఉత్సవ సభ్యులు తోట శ్యాంప్రసాద్, కాసం జగన్, బూర్లె మధు సూధన్, మురారి శెట్టి శ్రీధర్, మహంకాళి రమేష్, పోతుగంటి మల్లికార్జున్, వీరవెల్లి విజయ్,, మనసాని రామ్మూర్తి, జూలకంటి ఉదయ్, గుడిపాటి రమేష్,తెడ్ల వెంకటేశ్వర్లు, వందనపు రజనీకాంత్, వీర్లపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# గణనాథుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

33 వ వార్డ్ శ్రీ చైతన్య స్కూల్ వెనుక బజార్ లో భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు31) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని 33వ వార్డ్ విద్యానగర్ లో శ్రీ చైతన్య స్కూల్ వెనుకవైపు బజారులో సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేశు ని విగ్రహం వద్ద ఆదివారం కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్ధి వినాయక కమిటీ సభ్యులు మాట్లాడుతూ తాము మొదటిసారిగా వినాయకునికి విగ్రహాన్ని నెలకొల్పి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విఘ్నాలను తొలగించే వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. నవరాత్రి ఉత్సవాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఉప్పల చంద్రం, కళ్యాణి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 33వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగుల వాసు, నాయకులు కొండపల్లి సాగర్ రెడ్డి, కమిటీ సభ్యులు కొండా అనిల్ కుమార్, పగిడి కోటి, ముత్యాల ఉమేష్, మదూరి ప్రసాద్, గువ్వల సతీష్, భూక్యా సోమన్న, కొండా నరేష్, గవ్వ రవీందర్ రెడ్డి, ధరావత్ రమేష్, వడ్డేల్లి నాగప్రసాద్, గోగుల నిరంజన్, రామదుగు సతీష్, కొండా మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి ఏర్పాటు చేసిన చేబర్తి గ్రామ యూత్ బృందానికి సన్మానం

-రామకోటి రామరాజు సంస్థగజ్వేల్ ఆగస్టు 31 ( ప్రజా గొంతుక )మట్టి గణపతే శ్రేయస్కరమణి ప్రచారాన్ని నిర్వహించి భక్తులను చైతన్య పరుస్తూ పలు గ్రామాల్లో పర్యటించి మట్టి గణపతిని ప్రతిష్టించి పూజిస్తున్న కొందరిని ఎంపిక చేసి సత్కరిస్తున్నారు గజ్వేల్ లోని రామకోటి సంస్థ. అందులో భాగంగా ఆదివారం నాడు మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ భక్త బృందం వారు భారీ మట్టి గణపతిని ప్రతిష్టించిన సందర్బంగా శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కమిటీ వారికి శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ.... మట్టి గణపతిని ప్రతిష్టించి ఎందరికో ఆదర్శ ప్రాయంగా నిలిచారన్నారు.ప్రతి ఒక్కరూ కూడా మట్టి గణపతిని వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ప్లాస్టర్ అఫ్ పారీస్ విగ్రహాల వల్ల ఎన్నో నష్టాలు ఉన్నాయని తెలిపారు. భక్తులందరికి భద్రాచల తలంబ్రాలను అందజేశారు. మమ్మల్ని గుర్తించి ప్రోత్సాహించడం సంతోషంగా ఉందని రామకోటి రామరాజును చేబర్తి అంబేద్కర్ యూత్ గణేష్ బృందం వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ గణేష్ భక్త బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడినిదర్శించుకున్న ముస్కు నిశాంత్ రెడ్డి





గొల్లపల్లి మండలం ఆగస్టు 31 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపెల్లి మండల కేంద్రంలో హిందూ స్వరాజ్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసినటువంటి గణనాధుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికీ గణనాథుని ఆశీస్సులు ఉండాలని, క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి, ప్రజలందరికీ సకల శుభాలూ కలగాలని, విజయాలు సిద్ధించాలని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల ఏర్పాట్లు ముమ్మరం

## రంగంలోకి దిగిన రాష్ట్ర ఎన్నికల సంఘం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక ఎన్నికల ఏర్పాట్లు ముమ్మరం రంగంలోకి దిగిన రాష్ట్ర ఎన్నికల సంఘం.ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై దృష్టి సారించిన ఎన్నికల సంఘం.ఎన్నికలకు సమాయత్తం కావాలని కలెక్టర్లకు కీలక ఆదేశాలు.సెప్టెంబర్ 6న మండల వారీ పోలింగ్ కేంద్రాల జాబితా 8న రాజకీయ పార్టీలతో చర్చలు.సెప్టెంబర్ 10న తుది జాబితా విడుదల.జిల్లాలో 571 గ్రామ పంచాయతీలకు గాను 5 వేల 214 వార్డులు, 8,2,690 ఓటర్లకు 5214 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు.

# ప్రజాపాలనలో ఇంటి వద్దకే సీఎం రిలీఫ్ చెక్కులు



పేదలందరికీ మంచి ఆరోగ్యం, ఆహారం, ఇందిరమ్మ ఇళ్లు: కేఎల్ఆర్ప్రజా సమస్యలు తెలుసుకుంటూనే విఘ్నేశ్వర దైవదర్శనం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో.. కేఎల్ఆర్ మాట్లాడుతూ...సేవకుడే నాయకుడు అన్న సిద్ధాంతాన్నిఆచరించి చూపే జనసేనాని కిచ్చెన్న...ఎంత బిజీగా ఉన్నా... పేద ప్రజలు తన వద్దకు వచ్చారంటే ముందుగా సమస్యలు తెలుసుకునే గుణం. మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథులను లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు.సందర్భంగా సరూర్ నగర్ భగత్ సింగ్ నగర్ లో ఏకదంతుడికి పూజ చేసిన అనంతరం... మహేశ్వరి అనే మహిళకు సీఎంర్ఫ్ రూ.60వేల చెక్కును అందజేశారు.చెక్కుల కోసం కార్యాలయం చుట్టూ తిప్పించుకునే బిఆర్ఎస్ పాలన కంటే... ప్రజాపాలనలో ప్రజల వద్దకే సీఎం రిలీఫ్ చెక్కులు తీసుకొచ్చిన కేఎల్ఆర్ కు ధన్యవాదలు తెలిపారు భగత్ సింగ్ నగర్ వాసులు.అంతకు ముందు మహేశ్వరం పట్టణంలో ఇళ్లు లేవని గతంలో చెప్పిన పేద మహిళలు... కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కలిసి ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన విషయాన్ని తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా మంజూరు కాని వారికి త్వరలోనే ఇండ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. గూడు (ఇందిరమ్మ ఇళ్లు), కడుపునిండా అన్నం (సన్నబియ్యం) పేదలకు అందించటమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్య లక్ష్యమన్నారు కేఎల్ఆర్.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మహిళలపై జరిగే అత్యాచారాలు అరికట్టాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వాలి పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు తోడెం దుర్గ డిమాండ్ ప్రజా గొంతుక ఆగస్టు 31 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి ములకలపల్లి:మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి.ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2500 రూపాయలు ప్రతి మహిళ అకౌంట్ లో జమ చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ములకలపల్లి మండల పరిధిలో ముకమామిడి గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం మండల మహాసభ మడకం విజయ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సభను ఉద్దేశించి డివిజన్ కార్యదర్శి తోడెం దుర్గ మాట్లాడుతూ.ఆరు గ్యారెంటీ ల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ప్రభుత్వం ఇకనైనా స్పందించి ప్రతి మహిళా ఎకౌంట్లో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు మహిళలకు అన్ని విధాలుగా సమాన హక్కులు కల్పించాలని మహిళల మీద జరుగుతున్న దాడులు,అత్యాచారాలు ప్రభుత్వలు అరికట్టాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని,గ్రామాలలో బెల్ట్ షాపులు అరికట్టి కుటుంబాలను కాపాడాల్సిన ప్రభుత్వాలు గ్రామాలలో మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మనివ్వడం సరికాదని, మద్యానికి పద్యానికి బానిసై ఎన్నో కుటుంబాలు రోడ్డుపాలవుతున్నాయని, ప్రభుత్వాం మాత్రం నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యిందని ప్రభుత్వాన్ని విమర్శించారు.గత వారం పది రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామాలలో దోమలు ప్రబలి ప్రతి ఇంటిలో విష జ్వరాల బారిన పడుతున్న ప్రభుత్వాం మాత్రం పట్టించుకోవట్లేదు.ప్రభుత్వం వైద్య అధికారులను ఆదేశించి వెంటనే గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని,ప్రతి గ్రామంలో బ్లీచింగ్ శానిటరీ,క్లీనింగ్ వంటి పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలి.ప్రతి ఇంటికి దోమతెరలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్,పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ. మహిళలను ఉద్దేశించి సమాజంలో మహిళల మీద జరుగుతున్న దాడులు అరికట్టాలని,సమాజంలో స్త్రీ పురుషులు వంటి భేదాలు లేకుండా ఇద్దరికీ సమాన హక్కులు కల్పించి మహిళలు అన్ని విధాలుగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చట్టాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని మాట్లాడారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు నూప సరోజిని,రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్ర గొర్ల రామారావు,పౌర హక్కుల సంఘం నాయకులు బండారి నాగేంద్రబాబు మాట్లాడారు.అనంతరం నూతన కమిటీని ప్రవేశపెట్టడం జరిగింది.సంఘ అధ్యక్ష,కార్యదర్శులుగా మడకం విజయ,కల్లూరి పద్మ,ఉపాధ్యక్షులు ఇర్పా తులసమ్మ,సహాయ కార్యదర్శిగా మోడియం శ్యామల కోశాధికారిక తురసం భవాని ఎన్నుకోవడం జరిగింది.కమిటీ సభ్యులుగా సున్నం రమాదేవి పదం పాపమ్మ సోడే ముత్తమ్మ ఈసం శ్రీలత పొడియం పుష్ప సోయం సుహాసిని,బండారు సుహాసిని ఈర్ప జయమ్మ పాయం వెంకటమ్మ కనకం దుర్గ పద్దం శ్యామల తదితరులను మండల సభ్యురాలుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు తాటి రత్తమ్మ మండల మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.







## బుడగ జంగాల కాలనీలో వాటర్ ట్యాంక్ బురదగా మారిన నీళ్లు

వనపర్తి రూరల్ (ఆంధ్రప్రభ) ఆగస్టు 31వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీనివాసపురం 8వ వార్డులో బుడగ జంగాల కాలనీవాసులు గత ఐదు రోజుల నుంచి నీళ్లు రాకపోవడంతో ఈరోజు ఆదివారం బుడగ జంగాల కాలనీ ప్రజలు ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ ని సదర్శించి పరిశీలించగా నీళ్ల ట్యాంక్ ని క్లీనింగ్ చేయక వాటర్ ఎర్రగా మారి బురద మట్టి ఇనప షీలలు ఇసుక చెత్త చదరంగా మారిన నీళ్లు అనంతరం కాలనీ ప్రజలు మాట్లాడుతూ వనపర్తి మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా ... నీళ్ల ట్యాంకి ద్వారా 150 కుటుంబాలు నివసిస్తున్నటువంటి బుడగ జంగాల కాలనీ పీర్లగుట్ట లక్ష్మీనరసింహ కాలనీ సాగర్ కాలనీ అందరికీ ఈ వాటర్ ట్యాంక్ ద్వారానే విడుదల చేయడం జరుగుతుంది నీళ్లు తాగి అనేటటువంటి ప్రజలు జ్వరం జలుబు దగ్గు చిన్నపిల్లలకు విపరీతమైన మలేరియా జ్వరాలు బాధపడుతున్నామని వారన్నారు వెంటనే 8 వ వార్డు కాలనీవాసులు వాటర్ లైన్మెన్ కు ఎన్నిసార్లు చెప్పిన నిర్లక్ష్యం తోటే ఈ మాదిరిగా మారిందని వెంటనే మున్సిపల్ కమిషనర్ వాటర్ లైన్మెన్ పైన చర్యలు తీసుకొని వెంటనే పరిష్కరించాలని 8 వ వార్డు కాలనీవాసులు కోరారు

## బస్తీ దావకణాలు అంగన్వాడి కేంద్రాలు లేక సతమతమవుతున్న పేద ప్రజలు

సుల్తాన్ పూర్ గ్రామ సమస్యలు పరిష్కరించాలని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని కోరిన గ్రామస్తులుసమస్యలు పరిష్కారం అయ్యే దిశగా పోరాడుతాం – శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కారం చేయాలని ఈరోజు గ్రామస్తులు అందరూ కలిసి బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీరాములు తో మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న సుల్తాన్ పూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని మహిళలందరూ కాలినడకన మల్లాపూర్ గ్రామానికి చేరుకుని బస్సు ఎక్కుతున్నామని తెలిపారు. సరైన బస్తీ దవఖానాలు, అంగన్వాడి కేంద్రాలు లేక సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇట్టి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ప్రభుత్వంతో పోరాడుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, కార్యదర్శులు చైతన్య ప్రవీణ్ గౌడ్, బీజేవైఎం నాయకులు వరికుప్పల కిరణ్ రాజ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు కాలనీలలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసినటువంటి విఘ్నేశ్వరుడి మండపాలను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సందర్శించి బొజ్జ గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తుక్కుగూడ మున్సిపాలిటీలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్, రామిడి వీరకర్ణ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నియోజకవర్గ అధ్యక్షులు కీసర గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కోదూరు సోమేశ్వర్, విశ్వహిందూ పరిషత్ నాయకులు కళ్లెం రాజేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, చిల్లంపల్లి రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శివారెడ్డి, విక్కీ సాగర్, బీజేవైఎం నాయకులు ప్రదీప్, మనీష్ ముదిరాజ్, జెడి పవన్, సతీష్ నంద, రాంబాబు గౌడ్, కుమార్ చారి, జంగా చారి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



## వినాయకుడిని దర్శించుకున్న నిశాంత్ రెడ్డి

గొల్లపల్లి మండలం ఆగస్టు 31 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపెల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం వారు మరియు శ్రీ రాజేశ్వర యూత్ వారు ఏర్పాటు చేసినటువంటి గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికీ గణనాథుని ఆశీస్సులు ఉండాలని, క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి, ప్రజలందరికీ సకల శుభాలూ కలగాలని, విజయాలు సిద్ధించాలని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాడ సత్తయ్య చాడ వెంకటరమణ ఎర్ర శ్రీనివాస్ వెలిచాల బుచ్చయ్య రంగ రవీందర్ పల్లెర్ల గంగాధర్ రేగుంట రాజేశం అడగూరి మల్లేశం దేవరకొండ శ్యామ్ సుందర్ కసారపు ప్రవీణ్ గౌడ్ చారి కార్తీక్ మరియు తదితరులు.





## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

బోయ రాములు జిల్లా అధ్యక్షులు ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా.

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్1 సెప్టెంబర్ 2004 నుండి అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండల కేంద్రంలో బోయ రాములు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 10 గంటలకు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. కావున అధిక సంఖ్యలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని అలాగే మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాదులోని ఆర్ టీ సీ కళాభవన్ లో తెలంగాణ ఉద్యోగుల జే ఏ సీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే పాత పెన్షన్ సాధన పోరాట సభకు కూడా హాజరై విజయవంతం చేయాలని కోరారు.





## వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు మండపాలను దర్శించిన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరంఆగష్టు 31:) మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న శ్రీ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పలు మండపాలను దర్శించి, భక్తులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అదేవిధంగా దాసరి నారాయణ కాలనీలో గంగమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి తిరుమల హిల్స్,శేషాద్రి నగర్ కాలనీ,శ్రీ హిల్స్ కాలనీ,తిరుమల కాలనీ,గౌతమి నగర్ కాలనీ,బడంగ్పేట్లోని శిరిడీ ఎంక్లేవ్ వెల్ఫేర్ కాలనీ మండపాలలో భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్,మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ పాండు గౌడ్,గోవర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కవిత బాల్ రెడ్డి,ముద్ద పవన్,సంతోష్,శేఖర్ రెడ్డి,మురళీధర్,సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం01 సెప్టెంబర్2025

# చెన్నూరు బ్యాంకు కుంభకోణంలో క్యాషియర్ నారిగే రవీందర్ తో సహా ముగ్గురు బ్యాంకు ఉద్యోగులు అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా చెన్నూర్ ఎస్బిఐ లో బ్యాంకు ను తప్పుదారి పట్టించిన క్యాషియర్ నరిగె రవీందర్ అరెస్టు నిందితుల మొత్తం సంఖ్య :44 (ఇందులో 3 మంది బ్యాంకు ఉద్యోగులు)పట్టుబడిన బంగారు ఆభరణాలు 15.237 కిలోల బంగారు ఆభరణాలుపట్టుబడిన నగదు రూ.1,61,730/-2025 ఆగస్టు 23న ఉదయం 10 గంటలకు ఎస్‌బీఐ చెన్నూరుకు చెందిన రీజినల్ మేనేజర్ శ్రీ రితేష్‌కుమార్ గుప్తా గారు చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదులో 402 గోల్డ్ లోన్ అకౌంట్లలో గల బంగారు ఆభరణాలు (సుమారు 25.17 కిలోలు) రూ.12.61 కోట్లు మరియు రూ.1.10 కోట్లు నగదు దుర్వినియోగం చేసి దొంగిలించారని తెలిపారు.తక్షణమే రామగుండం పోలీస్ కమిషనర్ నలుగురు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, ఐపీఎస్ పర్యవేక్షణలో దర్యాప్తు బాధ్యతను జైపూర్ ఏసీపీ ఏ.వెంకటేశ్వర్ కి అప్పగించారు.దర్యాప్తు అధికారి ప్రత్యేక బృందాలు బ్యాంకులో శోధనలు జరిపి, సాంకేతిక ఆధారాలు సేకరించి, నారిగే రవీందర్ (క్యాషియర్) అకౌంట్ పై ఆడిట్ నిర్వహించారు. అందులో తీవ్రమైన అవకతవకలు మరియు అనుమానాస్పదంగా భారీ మొత్తంలో జమలు ఉన్నట్టు బయటపడింది.ప్రధాన నిందితుడు నారిగే రవీందర్ (క్యాషియర్)ను అరెస్టు చేసి విచారించగా, అతను ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లో నష్టపోయి 2024 అక్టోబర్‌కు ముందు రూ.40 లక్షలు కోల్పోయినట్లు ఒప్పుకున్నాడు. తన నష్టాన్ని తిరిగి పొందడానికి మరియు బెట్టింగ్ కొనసాగించడానికి, బ్రాంచ్ మేనేజర్ వెన్నాపురెడ్డి మనోహర్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి లక్కకుల సందీప్‌తో కలసి బ్యాంకులో మోసం చేయాలని పథకం వేసినట్టు తెలిపాడు. బ్యాంక్ కరెన్సీ ఛెస్ట్ తాళాలు మేనేజర్, క్యాషియర్ ఇద్దరి సంయుక్త ఆధీనంలో ఉండగా, మేనేజర్ తన తాళాన్ని క్యాషియర్‌కు ఇచ్చాడు. దీన్ని ఉపయోగించుకుని నారిగే రవీందర్ మేనేజర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగితో కలిసి బంగారం మరియు నగదును దొంగిలించడం ప్రారంభించాడు.అతను ఛెస్ట్‌లోని తాకట్టు బంగారాన్ని తరచూ బయటకు తీసుకువచ్చి, తన స్నేహితులు %-% కొంగొండీ బీరయ్య ( ఎస్బిఎఫ్సి మంచిర్యాల సేల్స్ మేనేజర్), కొడతి రాజశేఖర్ ( ఎస్ బి ఎఫ్ సి మంచిర్యాల కస్టమర్ రిలేషన్ మేనేజర్), బొల్లి కిషన్ ( ఎస్బిఎఫ్సి మంచిర్యాల సేల్స్ ఆఫీసర్)లకు ఇచ్చేవాడు. వారు ఆ బంగారాన్ని ప్రైవేట్ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీల్లో తాకట్టు పెట్టి లోన్లు తీసుకొని, వచ్చిన డబ్బును తమ ఖాతాల్లో జమ చేసి కొంత కమీషన్ తీసుకుని మిగిలిన మొత్తాన్ని రవీందర్‌కు పంపేవారు.ఇప్పటివరకు నిందితులు 10 ప్రైవేట్ గోల్డ్ కంపెనీల్లో ( ఎస్బిఎఫ్సి ఇండెల్ మనీ, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, గోదావరి అర్బన్, మనప్పురం, ముత్తూట్ ఫిన్‌కార్ప్, ముత్తూట్ మినీ) మొత్తం 44 మంది పేర్లతో 142 గోల్డ్ లోన్లు తీసుకున్నారు.అలాగే నారిగే రవీందర్ క్యాషియర్, మేనేజర్‌తో కలసి తన కుటుంబ సభ్యుల (భార్య, మరిది) పేర్లతో పాటు స్నేహితుల పేర్లలో 42 నకిలీ గోల్డ్ లోన్లు మంజూరు చేసి, బంగారం లేకుండానే రూ.1.58 కోట్లు డ్రా చేశాడు. (అక్కడ 4.14 కిలోల బంగారం తాకట్టు పెట్టినట్టు చూపించారు). దీంతో వాస్తవ నష్టం 21 కిలోల బంగారానికి సమానం.అదేవిధంగా, రవీందర్ ఏటీఎంలలో డబ్బు నింపే సమయంలో కూడా డబ్బు తీసుకునేవాడు.దర్యాప్తు అధికారి ఇప్పటివరకు 44 మంది నిందితులను అరెస్టు చేశారు. అందులో 3 మంది బ్యాంకు ఉద్యోగులు, 41 మంది సహకరించిన వ్యక్తులు ఉన్నారు.దర్యాప్తు బృందం చాకచక్యంగా విచారణ జరిపి, 15.23 కిలోల బంగారాన్ని ఎస్బిఎఫ్సి ఇండెల్ మనీ, గోదావరి అర్బన్, ముత్తూట్ మినీ, ఐఐఎఫ్ఎల్ కంపెనీల నుండి తిరిగి స్వాధీనం చేసుకున్నారు. మిగతా బంగారం ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, మనప్పురం మంచిర్యాల, మనప్పురం మార్కెట్ ఏరియా మంచిర్యాల, ముత్తూట్ ఫిన్‌కార్ప్, ముత్తూట్ ఫిన్ చెన్నూర్, ముత్తూట్ మినీ చెన్నూర్ నుండి స్వాధీనం చేసుకోవాలి. కంపెనీ మేనేజర్ల పాత్ర కూడా ఇంకా పరిశీలించబడుతుంది.ఈ కేసు బహిర్గతం కావడంలో ప్రత్యేక కృషి చేసిన మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, ఐపీఎస్, ఏసీపీ ఏ.వెంకటేశ్వర్, చెన్నూర్ ఇన్స్పెక్టర్ దేవేందర్ రావు, చెన్నూర్ రూరల్ సీఐ ఆర్.బన్సీలాల్, శ్రీరాంపూర్ సీఐ డి.వేణుచందర్, మంచిర్యాల రూరల్ సీఐ ఏ.అశోక్, డబ్ల్యుపీఎస్ ఇన్స్పెక్టర్ ఏ.నరేశ్‌కుమార్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ బాబురావు, ఎస్ఐలు పి.సుబ్బారావు, శ్రీధర్, రాజేందర్, శ్వేత, సంతోష్, లక్ష్మీప్రసన్న, కోటేశ్వర్, ఉపేందర్ రావు, చంద్రశేఖర్, రవి, హెడ్ కానిస్టేబుళ్లు శంకర్, రవి మరియు కానిస్టేబుళ్లు రమేష్, ప్రతాప్, తిరుపతి, లింగమూర్తి ల ను అభినందిస్తూ ప్రశంసలు అందించారు.





# ఆరుషి గేటెడ్ కమ్యూనిటీ లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న హాలియా సి ఐ, ఎస్ ఐ

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:31నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ ఆరుషి గేటెడ్ కమ్యూనిటీ లో నిర్వహించిన గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. సతీష్ రెడ్డి,హాలియా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయి ప్రశాంత్, పెద్దవూర సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రసాద్ దంపతులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నడం జరిగింది.పూజ అనంతరం మహా దంపతులచే అన్నదానం వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నిడమనూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ మరియు ఆరుషి గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు వారి అందరికీ పూజ అనంతరం చిరు సన్మానం చెయ్యడం జరిగింది.





# గణనాధులను దర్శించుకున్న పారిజాత నర్సింహారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని అల్మాస్ గూడ 4, 5వ డివిజన్, 24, 26వ డివిజన్ కి చెందిన పలు కాలనిలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథుని దర్శించుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి మహేశ్వరం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏఐసీసీ విచార్ విభాగ్ లో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఇందిరమ్మ కమిటి సభ్యుల, నాయకులు, కాలని కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కి బాత్ ప్రోగ్రామ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ125వ మాన్ కి బాత్ ప్రోగ్రాం ఆదివరం రోజు చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 28 మరియు 29 బూతులలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో



ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిభాసేతు పోర్టల్ ఆవిష్కరించడం జరిగింది.ఈ యొక్క పోర్టల్ వల్ల ఇంజనీరింగ్ లో ఉత్తీర్ణైన ప్రతిభావంతులైన విద్యార్థులకు కంపెనీలలో నియామకాలు జరిగే విధంగా వెంటనే ఉద్యోగాల కల్పన దిశగా ఈ యొక్క పోర్టల్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు అదేవిధంగా సూర్యుని నుండి వచ్చే కాంతితో సోలార్ పవర్ తోటి రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు ఈ యొక్క కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బాత్రాజు ప్రవీణ్ ఇటికాల దామోదర్ రెడ్డి పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు పర్నే శ్రీనివాస్ రెడ్డి కడారి ఐలయ్య ఊదరి రంగయ్య పర్నే అంజిరెడ్డి తూర్పునూరి నరసింహ పల్లె వెంకట్ రెడ్డి ఎర్రగోని మల్లేశం పర్ శేఖర్ రెడ్డి బంగారు రమేష్ పోలేపల్లి భాస్కర్ బోసి కృష్ణ పిల్ల శ్రీధర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు తేజం పురస్కారం మండికారి బాలాజీకి




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన ఓ కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తెలుగు తేజం పురస్కారాలు ప్రదానం చేశారు. నల్లమల ప్రాంతానికి చెందిన కవి, చిత్రకారుడు మండికారి బాలాజీ గారు, పద్యకవి వల్లూరు శివకి ఈ ప్రతిష్ఠాత్మక బహుమతి లభించింది. కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య మనవడు జీవిఎన్ నరసింహం, కవి గుర్రం జాషువా మనవరాలు, అలాగే అనేక మంది కవులు, సాహితీవేత్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ కళావేదిక వ్యవస్థాపకులు కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ “కవులు చరిత్రకు సారథులుగా, చీకట్లను పారద్రోలే కాంతిరేఖలుగా నిలవాలి” అన్నారు.మండికారి బాలాజీకి తెలుగు తేజం పురస్కారం రావడం పట్ల సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.



# మట్టి విఘ్నేశ్వరుని నిమజ్జనం చేసిన - యువకులు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 ( ప్రజా గొంతుక):జోగులాంబగద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు లోని వర్ష మొబైల్ షాప్ నందు ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని కృష్ణానది లో యువకులు ఘనంగా నిమ జ్జనం నిర్వహించారు.నది ఒడ్డున ముగింపు పూజలు చేసి తమ కోరిక లు తీర్చి విఘ్నాలు తొలగాలని కోరినట్లు యువకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యుత్ సభ్యులు నగేష్, ధరూర్ రవి,గోవింద్, జగదీష్, రాజ నరసింహ, జయసింహ,శివ శంకర్,మహేష్ నాయుడు తదితరులు ఉన్నారు.



# బీహార్ ఎన్నికల ప్రచారంలోభాగంగా

భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లిని దూషించడం దుర్మార్గం. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండల బిజెపిఅధ్యక్షులు బోయ నాగరాజు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత అయిన రాహుల్ గాంధీ భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లిని దూషించడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత అయినా రాహుల్ గాంధీ.. నరేంద్ర మోడీ తల్లిని దూషించడం అంత స్థాయి ఆయనది కాదని వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షుడు బోయ నాగరాజు కాంగ్రెస్ పార్టీ కి సవాళ్లు విసిరారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని తల్లిని దూషించడం పట్ల మేము దిష్టిబొమ్మలు దహగ%శీ% చేస్తే వాళ్లకు ఎందుకు అంతా నొప్పి అన్నారు. ఒక భారత ప్రధాని తల్లిని దూషిస్తే భారత దేశ ప్రజలను దూషించి నట్లు కాదా అని ప్రశ్నించారు.??దీని పైన దిష్టిబొమ్మలు దహగ%శీ% చేస్తే బిజెపి కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేయడం అది కాంగ్రెస్ పార్టీ సంస్కృతి సాంప్రదాయమేన అని ఆయన అన్నారు. భారతదేశానికి 2020లో కరోనా కోవిడ్ వ్యాక్సిన్ ఎంత క్రమశిక్షణతో భారత నరేంద్ర మోడీ ప్రజలకు అందించారరో అది భారత ప్రజలకు తెలుసు అని ఆయన గుర్తు చేశారు. మరియు కాంగ్రెస్ ప్రభుత్వం 1947 ఆగస్టు 15న స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటిదాకా ఎన్నో కుంభకోణాలు ఎంత అవినీతి చేశారో అది మీరు పంచాంగం చూసుకోండి అని ఆయన సూటి ప్రశ్నతో సమాధానం.



# గణేష్ నిమజ్జనం ఉత్సవ సమితి తీర్మానించిన 6వ రోజు 10వ రోజు మాత్రమే నిర్వహించుకోవాలి జిల్లా ఎస్పీ: రావుల గిరిధర్ ఐపీఎస్.,

వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక ) ఆగస్టు 31గణేష్ నిమజ్జనం శోభయాత్రలు సాయంత్రం 4 గంటలకు ప్రారంభించి రాత్రి 10 గంటలకు వరకు పూర్తిచేయాలిభక్తులు వీక్షించే సమయంలో గణేష్ నిమజ్జనం శోభాయాత్రను నిర్వహించుకోవాలినిర్వాహకులు శాంతియుతంగా వినాయక నిమజ్జనం పూర్తి చేయాలిగణేష్ నిమజ్జన శోభాయాత్రలు ప్రశాంతంగా జరిగేలా పోలీసుల పటిష్ట బందోబస్తు వనపర్తి జిల్లాలో వినాయక చతుర్థి నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో గణపతికి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించుకుని ఆ గణనాథుని నిమజ్జనం గణేష్ ఉత్సవ సమితి వారు వేద పండితులను సంప్రదించి శుభ దినం రోజులైన 6వ రోజు 10వ రోజు మాత్రమే నిమజ్జనం, శోభాయాత్రలను సాంస్కృతిక కార్యక్రమాలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ... వినాయక చవితి పండగ సందర్భంగా మన జిల్లాలో పట్టణాలలో, గ్రామాలలో అనేక గణేష్ మండపాలు ఏర్పాటుచేసుకున్నాం. వినాయక చవితి పర్వదినం నుండి భక్తి ప్రపత్తులతో ఆదర్శప్రాయంగా, శాంతియుతంగా వివిధ రూపాలలో వివిధ కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించుకున్నాం. వినాయక చవితి పర్వదినంలోని చివరి ఘట్టం నిమజ్జన కార్యక్రమం. కూడా సంస్కృతి సంప్రదాయాలను జాతీయ సమైఖ్యతను చాటి చెప్పే విధంగా ముగించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది కావున వినాయక ఉత్సవ సమితి సభ్యులు తీర్మానించిన సమయంలో 6వ రోజు 10వ రోజుల్లో మాత్రమే తప్పనిసరిగా నిమజ్జనం చేయాలి. మీ మీ వినాయకుల శోభాయాత్రరోజు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభించి భక్తితో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శిస్తూ భక్తులు వీక్షించే విధంగా క్రమశిక్షణతో రాజీవ్ చౌక్ చేరుకొని ప్రతి అడుగు భక్తి శ్రద్ధలతో వేస్తూ, ట్రాఫిక్ ఆంక్షలు పాటిస్తూ సాధారణ పౌరులకు, ప్రజలకు ఏ వర్గానికి అసౌకర్యం కలగకుండా, ఇబ్బందులు కలిగించకుండ. అతి ధ్వనులైన డీజే సౌండ్స్ ఉపయోగించకుండా ఆకతాయి చేష్టలు లేకుండా సంప్రదాయబద్ధంగా భజనలు, డోలు సన్నాయిలతో, మేళ తాళాలు,డప్పు వాయిద్యాలతో,కోలాటాలతో శోభాయాత్రను ముందుకు తీసుకొనివెళ్లి శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా శోభాయాత్ర నిర్వహించుకొని నిమజ్జనంచేసి గణేషుని కృపకు పాత్రులు కావాలని ఎస్పీ అన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఎస్సై మహమ్మద్ ఖాన్ సేవలకు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 31/ చుంచుపల్లి: భద్రాద్రి కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆదివారం ఏదో ఒక అధికారిక కార్యక్రమంలా కాకుండా, ఒక కుటుంబంలో జరిగే ముఖ్యమైన వేడుకలాగా జరిగిన వీడ్కోలు సభ అందుకు కారణం, 42 ఏళ్ల పాటు పోలీస్ శాఖకు అంకితమైన జీవితం గడిపిన ఎస్సై మహమ్మద్ కాజా మక్సుద్ అలీ ఖాన్‌కు ఇవ్వబడిన గౌరవం.డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ ముఖ్య అతిథిగా హాజరై, ఎస్సై ఖాన్‌ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ, ఖాన్ అనుభవం, నిబద్ధత మరియు నిజాయితీ కొత్త పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. “పోలీసు శాఖలో ఒక వ్యక్తి 42 సంవత్సరాలు నిస్వార్థంగా సేవలందించడం చాలా అరుదు,” అని ఆయన వ్యాఖ్యానించారు.ఖాన్ తన సేవలతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని, భవిష్యత్తులో కూడా ఆయన సేవలు గుర్తుండిపోతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా, ఖాన్ తన శేష జీవితాన్ని కుటుంబంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, ఆరోగ్యం కోసం వ్యాయామం, యోగా, ధ్యానం వంటివి అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ ప్రతాప్, వన్ టౌన్ సీఐ కరుణాకర్, త్రీ టౌన్ సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్ఐలు రవి, విజయలక్ష్మి, మానస, రాకేష్, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, ఇతర పోలీసు సిబ్బంది, మరియు ఖాన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఎస్సై ఖాన్‌ను అభినందించి, ఆయనకు వీడ్కోలు పలికారు.

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి రామకృష్ణాపూర్ ఎస్సై

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్




మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ ఆదివారం ఎస్సై రాజశేఖర్ ఆన్లైన్ మోసాలకు ఎవరు మోసపోవద్దని పలు సూచనలు చేసినారు ఆదిల్ పేట గ్రామానికి చెందిన. బాధితుడు అతనికి వాట్సాప్ లో వర్క్ ఇండియ అనే పేరుతో ఒక మెసేజ్ వచ్చిందని, అందులో పార్ట్ టైం జాబ్ ఆఫర్ ఉందని తెలిపారు.వారిచే పంపిన లింక్ ద్వారా రివ్యూస్ ఇవ్వాలనీ, వాటి స్క్రీన్ షాట్ తీసి పంపితే రోజుకు రూ.3000 నుంచి రూ.6000 వరకు సంపాదించవచ్చని చెప్పారు. మొదటగా వారు రూ.1500/- పంపిన తరువాత, మెంబర్షిప్ అవసరం అని నమ్మించి నాలుగు ట్రాన్సాక్షన్లలో మొత్తంగా రూ.70,000/ తీసుకున్నారు. తరువాత డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినపుడు ఎటువంటి స్పందన లేకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు రామకృష్ణపూర్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారుఈ సందర్భంగా ఎస్సై పలు సూచనలు చేసినారు బ్యాంక్, ఓటీపీ లింకులు) ఎవరితోనూ పంచుకోకండి ఆన్‌లైన్ లో ధృవీకరించని ఉద్యోగ ఆఫర్లు నమ్మవద్దు అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకండి మోసపోతే వెంటనే 1930 నంబర్‌కి కాల్ చేసి, ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు



## విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు31) సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డు సీతారామపురం వై జంక్షన్ వద్ద నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద ఆదివారం మారేపల్లి సోమనారాయణ సుజాత అండ్ సన్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడితే గత 13 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విఘ్నాలను తొలగించే వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.తొమ్మిది రోజులపాటు స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో రావుల శంకర్, రావుల వెంకటేశ్వర్లు, సంగు జానీ, తోట బిక్షం, సంగు శ్రీను, పగిళ్ల విజయ్, అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి సతీ సమేతంగా పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి జిల్లా( ప్రజా గొంతుక )ఆగస్టు 31వనపర్తి జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్ఠించిన వినాయక మండపంలో ఆదివారం గణనాథుడి సహస్ర పుష్ప అర్చన పూజ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సతీ సమేతంగా పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు



తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కల్పిస్తుందని ప్రజలందరూ సోషల్ మీడియాలో వచ్చే వదంతులు పుకార్లపై అప్రమత్తంగా ఉండాలని అపోహలకు గురి కావద్దని, ఏదైనా సమస్య ఉన్న ఏదైనా సమాచారం ఉన్నట్లయితే డయాల్ 100,స్థానిక పోలీసులు సమాచారం అందించాలని ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీసు వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని కాలనీ వాసులకు జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ పూజ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ సమితి సభ్యురాలు, శ్రీమతి బండి అపర్ణ వినాయక మండప నిర్వాహకులు కాలనీవాసులు, ఎస్పీ సీసీ, మధు, సూరా రవీందర్, పురుషోత్తంశెట్టి, నరేంద్రచారి, భాస్కర్ నాయక్, గట్టయ్య, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, రవి కుమార్ రెడ్డి, వెంకట్ స్వామి, రామకృష్ణ, కాలనీ మహిళలు అశ్విని, ప్రసన్న, మంజుల, పల్లవి, నేహా, మానస, లలిత, సరస్వతి, భారతి, సూర్య కళ, సరిత, తదితరులు పాల్గొన్నారు



## గద్వాల జిల్లా కేంద్రంలో కుంట వీధిలోని..

–లక్ష్మమ్మ దేవాలయం దగ్గర అన్నదానం. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కుంట వీధిలోని లక్ష్మమ్మ దేవాలయం దగ్గర అన్నదానం కార్యక్రమం ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద మురళి,సురేష్,బ్రదర్స్,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గం హాజరై విఘ్నేశ్వరుని దర్శించుకుని తీరుదాప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యాలయ వినాయక నిమజ్జనంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్.

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 31:)తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టిఎస్ఎస్ఓ) రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విగ్రహ నిమజ్జనం శుభకార్యమై పర్యావరణ హితంగా జరిగి,శాంతి, సౌభాగ్యం,సకల సాఫల్యాలు కలగాలని,అలాగే తెలంగాణలో విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మనాజీపేట్ రమేష్ గౌడ్,లక్ష్మణ్,పోలీస్ సిబ్బంది మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగాతనిఖీచేసినజిల్లా కలెక్టర్

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:31:: మద్దూరు న్యూస్::మండల పరిషత్ అభివృధి కార్యాలయాన్ని ఆదివారం నాడు, జిల్లా కలెక్టర్ శ్రీమతి కే హైమావతి ఆకస్మికంగా తనిఖీ చెయ్యడం జరిగింది. డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసిన అనంతరం, కార్యాలయం నందు శనివారం వరకు వచ్చినటువంటి అభ్యంతరాలను మరియు టి.పోల్ లో సరి చేయు ప్రక్రియను పరిశీలించారు. పరిశీలించిన తదుపరి సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, మరియు పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, పాల్గొనడం జరిగింది.



## పెన్షన్లు పెంచకుంటే ప్రభుత్వంపై పోరాటం

జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 31:ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆసరా, ఒంటరి మహిళలు,వికలాంగుల పెన్షన్లు పెంచకుంటే మాత్రం ప్రభుత్వంపై పోరాటం చేస్తామని వికలాంగుల హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు అన్నారు. దండోరా జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నందం, ఎంఆర్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షులు పల్లెపాటి మాధవి, వీఎచ్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షులు స్వరూపతో కలిసి ఆదివారం వీఎచ్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు బాసంపల్లి స్వామిగౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల ఇంచార్జి పల్లెపాటి మాధవి మాట్లాడుతూ ఎన్నికలలో వికలాంగులకు పెన్షన్ల పెంపు హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెనెక్కి 20 నెలలు కావసున్న ఇంతవరకు అమలు చేయకపోవడం దారుణమని ఆమె మండిపడ్డారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుకూలంగా, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పెంపును ప్రభుత్వం వెంటనే చేపట్టాలని ఆమె సూచించారు. చేద్దాం.. చూద్దాం అంటూ ప్రభుత్వం కాలయాపన చేస్తే ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల సంఘం నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టడం ఖాయమని ఆమె హెచ్చరించారు. ఏది ఏమైనా, ప్రభుత్వం మెడలు వంచైనా సరే వికలాంగుల పెన్షన్లు పెంపును సాధించి తీరుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కుమ్మరి కుమార్, కోశాధికారి సందిగల్ల భూమయ్య, మహిళా అధ్యక్షులు స్వరూప, మండల అధ్యక్షులు స్వామిగౌడ్,కౌడిపల్లి గొల్ల మల్లేష్, చెంది గువ్వల కుమార్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్,పాంబండ ఎర్పుల మైసయ్య, జానకీ, తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలో ప్లాస్టిక్ రహిత అన్నదాన కార్యక్రమం విజయవంతం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం ఘనంగా ప్లాస్టిక్ రహిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో గణేష్ మండప సభ్యులు మేర్గు నాగరాజు, ఎలుగం అనిల్, మెరుగు సారంగం, క్యాతం హరికృష్ణ, క్యాతం విజయసారధి, కర్ణాకర్, యోగి రాహుల్, బైరి సాయి, శివ, పవన్ తదితరులు పాల్గొని సేవా భావాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమం ప్రత్యేకత ఏమిటంటే, అన్నప్రసాదం వితరణలో పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించారు. ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్ల స్థానంలో పేపర్ గ్లాసులు, ప్లేట్లు మాత్రమే వినియోగించి పర్యావరణ హితమైన ప్రయత్నం చేపట్టడం విశేషం.






ఇలాంటి కార్యక్రమం మొట్టమొదటిసారిగా ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించడం స్థానికులకు సంతోషాన్ని కలిగించింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సింగం శంకర్, నరసింహులు మాట్లాడుతూ,, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం సమాజం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం అత్యంత అవసరం. ఈ ప్రయత్నం భవిష్యత్తులో మరింత విస్తరించాలి. అన్నదానం అన్నది మహాదానం, దీనిని ఆరోగ్యకరమైన విధానంలో నిర్వహించడం నిర్వాహకుల నిజమైన సేవాభావాన్ని ప్రతిబింబిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ కార్యదర్శి భీష్మాచారి, ఓదెల మండల అధ్యక్షులు వేణు, మల్లేశం, క్యాతం వెంకటేష్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఒక స్పష్టమైన సందేశం చేరింది. దేవాలయాల్లో మాత్రమే కాకుండా ప్రతి సామూహిక కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధం పాటించాలి. అప్పుడు మాత్రమే సమాజం ఆరోగ్యవంతమైన మార్గంలో ముందుకు సాగుతుంది అని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం మా అందరికీ ఒక కొత్త ఆరంభం. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానుకోవడమే మా లక్ష్యం. దేవాలయం ఒక పవిత్ర స్థలం, ఇక్కడి నుంచి ప్రారంభమైన ప్లాస్టిక్ రహిత కార్యక్రమం భవిష్యత్తులో గ్రామాల్లో, పట్టణాల్లో పెద్ద ఎత్తున జరుగాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం01 సెప్టెంబర్2025

# నిర్మాణాన్ని తొలగించినా నోటీసులతో వేధింపులు.

ప్రజా గొంతుక//హత్నూర ఆగష్టు 31// నిర్మాణం కూల్చేసినా అధికారుల వేధింపులు మాత్రం ఆగడం లేదు. కోర్టు కేసు ఉన్నప్పటికీ ఓ కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ అధికారులు మళ్లీ మళ్లీ నోటీసులు ఇస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది.



వివరాల్లోకెళితే గత 50 సంవత్సరాల నుండి నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డును దౌల్తాబాద్ గ్రామపంచాయతీ అధికారి నోటీసులతో వేధింపులకు చేస్తున్నారని ఆ షెడ్డు తాలూకు మహమ్మద్ దస్తగిరి, నసీర్, ఆరోపించారు. దౌల్తాబాద్ గ్రామపంచాయతీలో రివిజన్ రికార్డు.అసెస్మెంట్. యజమాని ధ్రువీకరణ పత్రం . రికార్డులు అన్ని ఉన్నప్పటికీ పంచాయతీ జిల్లా అధికారి వేధింపులకు గురి చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. నిర్మాణం అనుమతులు లేవని సాకుతో జిల్లా పంచాయతీ అధికారి తాను కట్టుకున్న రేకుల షెడ్డు ను పంచాయతీ అధికారులు జెసిబి సహాయంతో తొలగించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రేకుల షెడ్డు వివాదం కోర్టులో కేసు ఉన్నప్పటికీ తమకు నోటీసులు ఇస్తూ వేధింపులు గురి చేస్తున్నారనిబాధితులు అన్నారు. అనవసరంగా తమకు నోటీసులు ఇస్తూ ఇబ్బందులకు గురి చేయడంతో ఈ నెల 4న సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. అయినా మళ్లీ నోటీసులు ఇస్తూ మానసికంగా ఇబ్బందుల గురి చేస్తున్నారని బాధితులు వాపోయారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# అభివృద్ధి బ్రేక్, కార్యదర్శుల కష్టాలు: పంచాయతీలకు నిధులు కొరత:సత్తుపల్లి ఆగష్టు 31

ప్రజా గొంతుక న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ స్వరాజ్యం స్థానిక పాలనలో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామ పంచాయతీలు. తీవ్రమైన నిధుల, సమస్యలతో, సతమతమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,769 గ్రామపంచాయతీలో, పనిచేస్తున్న కార్యదర్శులు నిధులు లేక ప్రజలకు కనీస సేవలు అందించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా




సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామం పంచాయతీలు పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. గ్రామపంచాయతీలో వార్షికోత్సవం ఆధారంగా అయితే, పంచాయతీకి నిధులు సకాలంలో అందడం లేదు. పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా వీధి దీపాలు నిర్వహణ వంటి ప్రాథమిక అవసరాలు కూడా డబ్బులు లేకపోవడంతో, పంచాయతీల కార్యకలాపాలు దాదాపు నిలిచిపోయినాయి. కార్యదర్శిల ఆవేదన ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శి ఉన్నారు. వీరు గ్రామ గ్రామపంచాయతీ, అభివృద్ధికి కీలకమైన వారు కానీ ప్రస్తుతం నిధులు,లేమితో వీరు తీవ్ర మానసిక, ఒత్తిడికి, గురవుతున్నారు రోజువారి ఖర్చులు కూడా తమ జేబులో నుంచి డబ్బులు ఖర్చు చేయవలసిన పరిస్థితి నెలకొల్పొంది.తమ నెల జీతం నుంచి అప్పులు చేసి, పంచాయతీ పనులు నడిపించడం సిబ్బందికి ఇబ్బందులు పడుతున్నారు. పంచాయితీ కార్యకలాపు దాదాపుగా నిలిచిపోయాయి, కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఏమి చెప్పాలో, ఎలాంటి అభివృద్ధి పనులు జరగటం లేదు. ప్రజలు కూడా అసంతృప్తిగా ఉన్నారు. రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాల మరమ్మతులు వంటి పనులు కోరుకుంటున్నారు. గ్రామీణ అభివృద్ధి సంక్షేమ లక్ష్యముగా పనిచేసే గ్రామపంచాయతీలోకి నిధులు సకాలంలో అందకపోతే,ఆ ప్రధాన, ప్రభావం నేరుగా ప్రజలపై ప్రజలపైనే ఉంటుంది. ప్రభుత్వం ఈ సమస్యలో తక్షణమే పరిష్కరించి పంచాయతీలకు అవసరమైన బడ్జెట్ని కేటాయించాలని తద్వారా గ్రామంలో అభివృద్ధి పనులు జరిగి పొందుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.



# కోరిన మొక్కులు తీర్చే దేవుడు గణనాథుడు... మాజీ మంత్రి

సిగిరిపురం గ్రామంలో.. బీపీసీఆర్ ల్యాండ్మార్క్ విల్లాస్ లో.. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం సిరిగిరి పురం గ్రామ పంచాయతీ పరిధిలోని బీపీసీర్ ల్యాండ్ మార్క్ విల్లాస్ లో ఘనంగా నిర్వహించిన గణనాథుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు పి.సబితా ఇంద్రారెడ్డికి వినాయకుని తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించిన కాలనీ వాసులు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# అమ్మానాన్న అనాధ ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్డూరు గ్రామానికి చెందిన కీర్తి శేషులు బోడ అశ్రత భర్త అశ్విని కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి జ్ఞాపకార్థం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఉన్నటువంటి అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది



అశ్రుత అకాల మరణంతో మాకు దూరమైలి16 నెలలు కావస్తున్నది. మీరు మా మధ్యన లేని లోటు మాకు తీరనిదని మీ యొక్క పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని పార్థిస్తున్నామని కొడుకులు అమ్మానాన్న తమ్ముడు మరియు కుటుంబ సభ్యులు తెలియజేశారు

# ప్రజలందరు క్షేమంగా ఉండాలని గణపయ్యకు ప్రత్యేక పూజలు..

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు31// హత్నూర మండలం దౌల్తాబాద్ శ్రీ సాయి యువజనసంఘం ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్య కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ సాయి యువజనసంఘం సభ్యులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కురుస్తున్నవర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లు తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ,వారి ఆత్మకు శాంతి



చేకూరాలని,భగవంతుణ్ణి వేడుకున్నారు.ఎంతో మంది రైతులు, పంటలు మునిగిపోయి దిక్కుతోచని పరిస్థితి లో ఉన్నారని పేర్కొన్నారు.పకృతి జల ప్రళయం వల్ల ఒక పక్క ప్రజలు,మరో పక్క రైతులు,అస్తవ్యస్తంగా మారిందన్నారు.వీరందరికీ భగవంతుడు చల్లగా చూడాలని , శనివారం బొజ్జ గణపయ్య కు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా గణపయ్యకు పలు రకాల నైవేద్యాలు సమర్పించి జై జవాన్ జై కిసాన్ అని నినాదం చేశారు.దేశానికి అన్నంపెట్టేది రైతు ఐతే దేశాన్ని కంటికి రెప్పలా చూసుకునేది జావా న్ అంటూ యూత్ సభ్యులు స్పష్టం చేశారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గాలి కొండలు గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు గ్రామపంచాయతీలో జంగాల కాలనీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్యను ఏర్పాటు చేశారు. గాలి కొండలు గౌడ్ ,పాల్గొని ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు , ఆలయ ప్రధాన అర్చకులు బొజ్జ గణపయ్యకు ప్రార్థన, గణపతి



సంకల్పం కలశపూజ, వినయ అష్టోత్తర శత నామవళి మంత్రాలు చదువుతూ వినాయక వ్రత కథను వివరించారు. వినాయక స్వామి వారికి తీర్థ నైవేద్య ప్రసాదాలు సమర్పించారు ఈ సందర్భంగా గాలి కొండలు గౌడ్ , మాట్లాడుతూ విగ్నేశ్వరుని విఘ్నాలు తొలగి మమ్ములను చల్లగా దీవించాలని కోరుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని పాడి పంటలు బాగా పండాలని స్వామివారి అనుగ్రహం గుర్రంపోడు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు,ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో పోలేపల్లి మల్లేష్ వోడ్డగొని మల్లేష్ గౌడ్, సంతోష్ మదు మణి, నరేష్, సాయి, లోకేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వీరన్న కుటుంబానికి అండగా మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కాంటాల వీరన్న కుమార్తె సంకీర్తన ఆగస్టు 15వ తేదీన కరీంనగర్లోని శ్రీ చైతన్య కళాశాలలో చదువుకుంటున్న సమయంలో ఆకస్మికంగా స్పృహ తప్పి పడిపోయింది. కుటుంబ సభ్యులు, స్నేహితులు వెంటనే ఆమెను స్థానిక వైద్యులకు చూపగా, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని యశోద హాస్పిటల్కు తరలించారు. అక్కడి వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ, పూర్తి స్థాయిలో కోలుకోవాలంటే సుమారు 20 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కుటుంబం ఆ వ్యయాన్ని భరించే స్తోమత లేకపోవడంతో, తుదకు సంకీర్తనను నిమ్స్ హాస్పిటల్లో చేర్పించారు.ఈ విషయం తెలిసిన వెంటనే పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్కి వెళ్లి సంకీర్తనను ఆదివారం పరామర్శించారు. వైద్యుల పరిస్థితిని, చికిత్స విధానాన్ని తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ పరంగా, వ్యక్తిగతంగా కూడా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి, మెరుగైన చికిత్స అందేలా చూసి, అవసరమైన సహాయం అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. కష్టకాలంలో తమకు పార్టీ అండగా ఉంటుందని, కుటుంబం ఆందోళన చెందవద్దని వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంలో ఆయనతో పాటు శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వీరంతా కలిసి సంకీర్తన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.సంకీర్తన ఆరోగ్యంపై గ్రామస్థులు, బంధుమిత్రులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆమె త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కూడా దాసరి మనోహర్ రెడ్డి చేసిన పరామర్శను అభినందిస్తూ, పార్టీ సీనియర్ నాయకులు కష్టసమయంలో కుటుంబానికి అండగా నిలబడటాన్ని ప్రశంసించారు

# రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ భారత ప్రధాని నరేంద్రమోదీ అమ్మపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూబీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ




భారత ప్రధాని నరేంద్రమోదీ అమ్మపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని హెచ్చరించారు.వెంటనే రాహుల్ గాంధీ నరేంద్ర మోదీ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిల్లయ్య,బీజేపీ జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరెడ్డి,దిశా కమిటీ మెంబర్ జానకి రాం,బీజేపీ సీనియర్ నాయకులు చంద్రలింగం,సందని బిచ్చయ్య,సూర్యాకాంత్,వెంకట్ రాములు,ప్రధాన కార్యదర్శులు పోమాల నరేష్,పెరుమల వెంకటేష్, ఎంపీటీసీ కో-కన్వీనర్ గాదె మహిపాల్,గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్,బీజేపీ ఉపాధ్యక్షులు కొండా అంజి,రాజు, కార్యదర్శి రామచంద్రయ్య,రాంపూర్ రామకృష్ణ,వెంకటయ్య,అంజి,శివ, నరేష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల్లో, నిమగ్నమైన, సిపిఎం పట్టణ కమిటీ: సత్తుపల్లి ఆగష్టు 31

, ప్రజా గొంతుక న్యూస్ :అంబేద్కర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి ఐదవ వార్డు సమస్యలు పరిష్కరించాలి సిపిఎం ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో సర్వేసిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సత్తుపల్లి పట్టణ ప్రాంతంలో అంబేద్కర్ నగర్ వివిధ ప్రాంతాల్లో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ డ్రైనేజీ అస్సాంపూరితంగా నిర్మించటం వల్ల డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు, అదేవిధంగా మురుగునీరు చేరి దోమలు, పందులు తిరుగుతున్నాయి కొన్ని ప్రాంతాల్లో అసలు డ్రైనేజ్ లేని పరిస్థితులు ఉన్నాయి అంతేకాకుండా అర్హులైన పేదలకు ఇల్లు ఇల్లు స్థలాలు ఇవ్వాలని ఇవ్వాలని అన్నారు వర్షాకాలం ప్రారంభమై అంబేద్కర్ నగర్ ప్రాంతంలో దోమలు మందు పిచికారి పిచికారి చేయాలని అదేవిధంగా సీజనల్ వ్యాధులు రాకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు, సంబంధిత అధికారుల దృష్టికి



తీసుకెళ్లిన గాని మా సమస్యలు పరిష్కరించట్లేదని ప్రజలు సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు, అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు రావుల రాజబాబు, మహిళా సంఘం నాయకులు పాకల పాటి ఝాన్సీ, పుష్పవల్లి స్థానికులు రామలక్ష్మి, వంశి, చల పల్లి వెంకటేశ్వరరావు మదన్మోహన్ జ్యోతి, అన్నపూర్ణాదేవి, పద్మ మరియమ్మ, సుజాత రమాదేవి ,రూప, శ్రీదేవి విజయలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# దావూద్ గుడా తండాలో..

# గణనాధునికిప్రత్యేకపూజలు

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని దావూద్ కూడా తండలో బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్ శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శంకర్ మాట్లాడుతూ ఆ యొక్క గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సుఖసంతోషాలతో ఎల్లవేళలా ప్రజలంతా ఉండాలని గణపతిని మొట్టమొదటిగా ఆరాధించే దైవంగా ప్రతి ఒక్కరూ ఉంటారు కాబట్టి గణనాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు ఈ యొక్క పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# నీళ్లను ఒడిసిపట్టిజలరాశలనుపెంపొందించిందికె.సి.ఆ.ర్

పోడు భూముల రైతులకు పట్టాలు ఇచ్చిన ఘనత కె.సి.ఆర్ ది నిండు కుండలా మారిన కుంటలను సందర్శించి జలపూజలు చేసిన మాజీ మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక (ఆగస్టు 31 వనపర్తి జిల్లాలోని స్వయంగా రైతులతో కలిసి ట్రాక్టర్ నడిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి మండలం తిరుమలయ్య గుట్ట ఫారెస్ట్ నందు నిర్మించిన తిరుమలయ్య కుంట మరియు పెద్దగూడెం తండా ధీద్య కుంటలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం నాయకులు,రైతులతో కలిసి సందర్శించి నిండుకుండలా నీళ్లతో నిండిన జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ హయాములో ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి వృథా కాకుండా నీళ్లను ఎక్కడికక్కడ చెక్ డ్యాంలు,కుంటలు నిర్మించి కాపాడిన ఘనత కె.సి.ఆర్ ది అని కొనియాడారు. తన హయాములో తిరుమలయ్య గుట్ట అటవీ ప్రాంతములో ఉన్న చిన్న కుంటను మరియు పెద్దగూడెం తండా ధీద్య కుంటను ఆధునీకరించి చెరువులను తలపించే విధంగా పునర్నిర్మించామని అన్నారు. ఈ కుంటలవల్ల చాలా ఏండ్లుగా గిరిజన రైతులు తమ సొంత పొలాలతో పాటు పోడు భూములను సాగు చేసుకొనేవారని ఆనాటి పరిస్థితులలో నీళ్లు లేక చాలా ఇబ్బంది పడేవారని ఈ కుంటల నిర్మాణంతో రైతులకు సాగునీరుతో పాటు ఆటవి జీవులకు త్రాగునీరు అవకాశం కలిగి పశు పక్షాధులకు ఈ ప్రాంతములో అభివృద్ధి చెందాయని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న 32మంది రైతులకు పట్టాలు ఇచ్చామని ఇంకా గుర్తించబడ్డ 62మంది రైతులు ఇంకా మిగిలారని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వారికి కూడ పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,కె.మాణిక్యం,రవిప్రకాష్ రెడ్డి, మాధవ్ రెడ్డి, నరేష్,దేవర్ల.నరసింహ,మహేశ్వర్ రెడ్డి,ధర్మా నాయక్,నారాయణ నాయక్, సునీల్ వాల్మీకి,చిట్యాల.రాము, జోహేబ్ హుస్సేన్,ఎర్వ. సాయిప్రసాద్ కొండన్న,తిరుమలయ్య,కృష్ణా నాయక్,టేక్యాచత్రూ నాయక్ నాగరాజ్, అంజి నాయుడు, బాబు నాయక్, రవి నాయక్, తదితరులు ఉన్నారు.









## సబ్ ఇన్స్పెక్టర్, ఆఫ్ పోలీస్ ఎన్ వెంకట్ కృష్ణ. ఆధ్వర్యంలో,గ్రావెల్స్ తో గుంతలను పూడ్చివేత :

సత్తుపల్లి ఆగష్టు 31, ప్రజా గొంతుక న్యూస్: తల్లాడ, పట్టణ కేంద్రంలో,స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నందు ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంతలు ఏర్పడడం వల్ల వాహనదారులు మరియు రోడ్డు మీద తిరిగే ప్రజలు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈరోజు ఆ గుంతలను తల్లాడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్ వెంకట్ కృష్ణ. ఆధ్వర్యంలో,గ్రావెల్స్ తో గుంతలను పూడ్చి వేయడం జరిగింది. నిరంతరం భారీ వాహనాలు తల్లాడ రింగ్ రోడ్డు ప్రాంతం నుంచి వెళుతూ ఉంటాయి. కాబట్టి వాహనదారులు ఎలాంటి ఇబ్బంది పడకుండాఎలాంటి ప్రమాదాలు జరగకుండా గుంతలు పూడ్చి వేయడం జరిగింది. ఇలాంటి మంచి పని చేసిన పోలీస్ శాఖ వారికి తల్లాడ మండల ప్రజానిక తరపునుంచి ప్రత్యేక కృతజ్ఞతలు. తెలియజేశారు.

## రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావురాహుల్ గాంధీ బహిరంగంగా క్షమాపణ వెంటనే చెప్పాలి అంటూ భారతీయ జనతా పార్టీ బోనకల్ మండల నాయకులు డిమాండ్బోనకల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తాళ్లూరు మౌనిక ఆధ్వర్యంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం టైగర్ మాజీ జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బోనకల్ ఎస్సై పి వెంకన్న అడ్డుకున్నారు. అనంతరం రోడ్డుపై బైఠాయించిన బిజెపి రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణని నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు మర్సకట్ల స్వర్ణాకర్ పాపట్ల రమేష్ బోనకల్ మండలానికి చెందిన నాయకులు తాళ్లూరు సురేష్ జంపాల రవి కాలసాని పరశురాం మరిదు పరశురాముడు బంధం నాగేశ్వరావు దొంతు బోయిన సురేష్ వజ్రాల మల్లాచారి బెజవాడ నాగ శివాజీ బల్లెపోగు నరేష్ తాళ్లూరు కిషోర్ ప్రవీణ్ లను మరియు కార్యకర్తల ను అన్యాయంగా అరెస్ట్ చేశారు.





# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

బిజెపిమెదక్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్ 31 08 225 మెదక్ జిల్లా వెల్దుర్తి బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ నరేంద్ర మోడీ మాతృమూర్తి పై అనుచితమైన అసభ్యకరమైన పదజాల ని ఉపయోగించి విమర్శించడం జరిగింది. ఆ దుశ్చర్యకు నిరసనగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు రాష్ట్ర బిజెపి శాఖ పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా వెల్దుర్తిమండల కేంద్రంలో జిల్లా పార్టీ ఉప అధ్యక్షులు శ్రీనివాస్ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కోదండ శేఖర్ గౌడ్ కర్రె వెంకటేశం నాగరాజు శ్రీధర్ గౌడ్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి తదుపరి వారు మాట్లాడుతూ అవినీతికి పర్యాయపదంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ యువ నేత అయిన రాహుల్ గాంధీ దేశానికి పట్టిన చీడపురుగుఅని భారతదేశ దరిద్రానికి కారకులని కాంగ్రెస్ నశించేటంతవరకు దేశానికి విముక్తి లేదని ఎంతో సుభిక్షంగా పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ని ఎదుర్కోలేక బీహార్ లో కూడా బిజెపి హవా నడుస్తుండంతో దాని జీర్ణించుకోలేని లౌకికవాదులైన కాంగ్రెస్ నాయకులు అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తున్నారని ఈ విధంగా మరో మారు బిజెపి నాయకత్వం పైన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అయినా బిజెపి శ్రేణులు కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టే రోజులు ముందు ఉన్నాయని హెచ్చరించడం జరిగింది.





# ప్రజల అభివృద్ధికి అండగా కాంగ్రెస్

# మూల ప్రేమ్ సాగర్ రెడ్డి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని శానగొండ, గొల్లపల్లి గ్రామాలలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటున్న లబ్ధిదారులను కలిసి ఇళ్ల నిర్మాణం పురోగతిని సమీక్షించారు. ఇళ్లను వేగంగా పూర్తి చేసి ప్రభుత్వం నుంచి లభించే 5 లక్షల రూపాయల సహాయాన్ని సమయానికి పొందాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు.గ్రామాల్లో జరుగుతున్న విగ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాధులను ఆయన దర్శించుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ, ఇళ్ల నిర్మాణంలో ఎవరికైనా ఇబ్బందులు, సమస్యలు ఎదురైతే గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా మా దృష్టికి తీసుకురావాలి. అటువంటి సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే విజయరమణా రావుతో చర్చించి తగిన సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. అలాగే, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పరస్పర సమన్వయం చేసుకుంటూ, లబ్ధిదారులకు మార్గనిర్దేశం చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకం సాధారణ ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి. దాన్ని సక్రమంగా వినియోగించుకోవడానికి ప్రతి లబ్ధిదారు ఇళ్లు పూర్తి చేయడానికి కృషి చేయాలి. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి, ప్రతి ఒక్కరి అభివృద్ధికి అండగా ఉంటుంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనలో

# పాల్గొన్న పత్తిపాకభజన మండలి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట ఆగస్ట్ 31 :హిందూధర్మ ప్రచార పరిషత్శ్రీ రామదాసు భజన మండలి తెలంగాణ రాష్ట్రం వారి సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానం ఆదేశము మేరకు.శ్రీ రామాంజనేయా భజన మండలి పత్తిపాక భజన భక్తులు శ్రీ రామదాసు భజన మండలి హన్మకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ మాందాడి రాజు, శ్రీ రామదాసు భజన మండలి శాయంపేట మండలశాఖ కార్యదర్శి తడుక సదానందం గారి పర్యవేక్షణలో ప్రతి సంవత్సరం లాగానే తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరి నామ సంకీర్తన చేయడం జరిగింది. అలాగే మాడ విధుల్లో ఉదయం భక్తీ గీతాలు ఆలపిస్తూ నగర సంకీర్తన కార్యక్రమాలు చేయడం జరిగిందనీ తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరి నామ సంకీర్తన, భజన కార్యక్రమం గత 10 సంవత్సరాలుగా అవకాశం రావడం అదృష్టంగా, భావిస్తున్నామని, భక్తి భావం పెంపొందించడానికి ఆధ్యాత్మిక, భక్తి భజన కార్యక్రమాలు చేయడం అవుతుందని అదేవిదంగా గ్రామప్రజల సహకారంతో గత 29 సంవత్సరాల నుంచి చేస్తున్నామని శ్రీరామదాసు భజన మండలి హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాందాడి రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు తడుక సదానందం, కూనురి రాజు, తుడం కుమారస్వామి, గజ్జి మహేందర్, తడుక రవి, కుసుమ రమేష్, పింగళి సాంబరెడ్డి, నామూతబాజీ శ్రీధర్, నాలిక శంకర్, వైద్యుల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. అనంతరం సందర్భంగా సీపీ మాట్లాడుతూ. ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ముఖ్యంగా రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు.అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను సీపీ ప్రారంబించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది, పిల్లలు, మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరి నది లో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాస్, సిసి హరీష్, ఆర్ఎస్ఐ పోచలింగం, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



## మర్రి నారాయణ రెడ్డి కాలనీ - 1 లో ఘనంగా అన్నదానం

జీడిమెట్ల ఆగస్టు 31( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎం.ఎన్.రెడ్డి కాలనీ ఫేస్ -1 లో ఆదివారం గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్ర రెడ్డి తనయుడు చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు అన్న ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సూదుల సంపత్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, పరమేశ్వర్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, బిక్షపతి, విజయ్, బాపిరెడ్డి, సత్య రామ్, కవిత, శిరీష, స్వప్న, అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శివాజీ యూత్ గణేష్ మండపంలో ఐదవ రోజు పూజ కార్యక్రమం

పూజా కార్యక్రమంలో అన్నదాన ప్రభు: జగదీష్. ప్రేమ్ లాల్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపంలో ఐదవ రోజు జగదీష్. ప్రేమ్ లాల్ దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు అలాగే అన్నదన్న కార్యక్రమం నిర్వహించారు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళ గణనాధుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మునగపాటి నవీన్. ములగాషా సత్తయ్య ముదిరాజ్. సన్నీల శివ ముదిరాజ్. బలచారి. శ్రీకాంత్ ముదిరాజ్. శీను ముదిరాజ్. దూసకంటి ప్రభాకర్. దూసకంటి శీను. నాగేష్. మనీ ముదిరాజ్. గణేష్ ముదిరాజ్. నరేష్ తోట బాయ్ . తేజ ముదిరాజ్. శ్రీకాంత్ ముదిరాజ్. జస్వంత్ ముదిరాజ్. శ్రావణ్. శివాజీ యూత్ భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు..



## కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు

ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట నియోజకవర్గంలి,నర్సంపేట మండలం,భాంజీపేట గ్రామా వివిధ పార్టీలకు చెందిన యువకులు అజ్మీరా అనిల్,అజ్మీరా రాజు,కొర్ర బద్రు,గుడిసె వెంకన్న,కట్ల అభినయ్ రెడ్డి,కోరా చరణ్,నీలం అఖిల్,దుపాటి శ్రావణ్ గార్లు భాంజిపేట గ్రామ బూత్ అధ్యక్షులు తాళ్లపెల్లి రాజు గారి ఆధ్వర్యంలో,మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ గారి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్ష్యంలో బిజెపి పార్టీలో చేరారు%ా%.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ%ా%. బిజెపి దేశంలో సాధిస్తున్న పురోగతి,జాతీయవాద సిద్ధాంతం నచ్చి,ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వానికి ఆకర్షితులై,పేద - బడుగు-బలహీన వర్గాల కోసం అయన చేస్తున్న సేవను,తెలంగాణ రాష్ట్రంలో మోదీ గారిపై, బిజెపి పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను గుర్తించి పార్టీలోకి విచ్చేస్తున్నారు..తెలంగాణలోని గ్రామ పంచాయితీలకు,ఎంపీటీసీ, జడ్పిటీసీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పడకేసింది,ఓడిపోతామన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా కూడా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వెనకడుగు వేస్తుంది.కానీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా,ఎదుర్కోవడానికి బిజెపి సిద్ధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి గారు,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి గారు మరియు తదితరులు పాల్గొన్నారు



## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు అబ్దుల్ రహీం ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని గణేష్ ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, అబ్దుల్ రహీం అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ హాస్పిటల్ వద్ద 29వ వార్షికోత్సవం సందర్భంగా 39 వ వార్డు నందు ఏర్పాటుచేసిన గణేశుడు విగ్రహ వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలతోపాటు నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొక్కు సోమేశ్వర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాంభాయమ్మ, నాయకులు ఆయుబుఖాన్, వై ఎల్ ఎన్ గౌడ్, బొల్లెద్దు దశరథ, గడ్డం వెంకన్న, బైరు వెంకన్న గౌడ్, విగ్రహ దాత కొందూరు నగేష్, కళ్యాణి కుమారులు ఆదిత్య రామ్, అభిరామ్, రమేష్ రెడ్డి, గణేష్ నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఈదులయాదగిరిని పరామర్శించిన

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు31) సూర్యాపేట: బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఈదుల యాదగిరి సతీమణి ఈదుల లీలమ్మ అనారోగ్యంతో మరణించడంతో జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం వద్ద యాదగిరి కుటుంబాన్ని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదివారం పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భగవంతుడు ఆమె ఆత్మకు శాంతిని చేకూర్చాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ కౌన్సిలర్లు ఆకుల లవకుశ, తాహేర్ పాషా, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు గుంటి సైదులు ముదిరాజ్, బూరుగడ్డ రఘు, తదితరులు ఉన్నారు



## వినాయక మండపాల సందర్శనలోపడాల అజయ్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి, గొల్లపల్లి, నారాయణరావుపల్లి, సాంబయ్యపల్లి, నీరుకుళ్ల, చిన్నకల్వల గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ పర్యటించారు. పలు గ్రామాల్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్‌లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులతో కలిసి విఘ్నేశ్వరుడి పూజ కార్యక్రమంలో పాల్గొని విఘ్నేశ్వరుని దీవెనలు పొందారు.అలాగే ప్రతి గ్రామంలో ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన కుంకుమపూజలు మరియు అన్నదాన కార్యక్రమాలలో కూడా అజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక చవితి మన సమాజానికి ఐక్యత, శాంతి, భక్తికి ప్రతీక. గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మన గ్రామాలు, కుటుంబాలు, ముఖ్యంగా యువతపై ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. గణేష్ మండపాలను అద్భుతంగా అలంకరించి, పూజా కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించిన నిర్వాహకులకు, యువతకు, గ్రామ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ పండుగ మన అందరి సత్సంకల్పాలను నెరవేర్చేలా దోహదం చేస్తుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో స్థానిక గణేష్ ఉత్సవ కమిటీలు అజయ్‌ను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమాల్లో కిసాన్ సెల్ అధ్యక్షులు పన్నాల రాములు, సింగిల్ విండో వైస్ చైర్మన్ దికొండ శ్రీనివాస్, డీసీఎంస్ మాజీ డైరెక్టర్ జానీ, మాజీ సర్పంచ్‌లు రమేష్, రాజిరెడ్డి, సత్యనారాయణరావు, విజేందర్, రమేష్ గౌడ్, ఉప సర్పంచ్‌లు గొల్లపల్లి రవి, కొమురయ్య, హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్, రాజు, శ్రవణ్, రమేష్, పడాల రవీందర్, పొన్నం చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు దాసరి సతీష్, అలాగే గ్రామ ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.ప్రతి మండపంలో ఉత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయని, భక్తుల భాగస్వామ్యం విశేషంగా ఉందని గ్రామస్థులు తెలిపారు. గణనాథుడి కృపతో గ్రామాల్లో సౌఖ్యం, అభివృద్ధి కలగాలని అందరూ కోరుకున్నారు.



## ముసలిమడుగు గ్రామ సమస్యలనుపరిష్కరించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం పర్ణశాల పంచాయితీ పరిధిలోని ముసలిమడుగు గ్రామ సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి ముసలిమడుగు గ్రామ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచిలి వంశీకృష్ణ అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా కొమరం వారి గుంపు, కనితి వారి గుంపు లో గల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ వాగే వెంకట్ పొలం నుంచి కనితివారి గుంపు కి సరైన రోడ్డు లేదని వెంటనే ఆ రోడ్డు వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ముసలమడుగు గ్రామంలో గల జిపిఎస్ స్కూల్లో కాంపౌండ్ లోపల గ్రావెల్ పోయికపోవటం వల్ల వర్షాలు పడినప్పుడు ఆ కాంపౌండ్ లోపల మోకాళ్ళ లోతు నీళ్లు నిల్వ ఉంటుందని దీనివల్ల పిల్లలు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వెంటనే స్కూల్ కాంపౌండ్ లోపల గ్రావెల్ పోసి ఎత్తు పెంచవలసిందిగా ఆయన డిమాండ్ చేశారు.కొమరం వారి గుంపులో వాగే చిలకమ్మా ఇంటిదగ్గర ఉన్న ఒకే ఒక బోరు పాడైపోయి ఆరు నెలలు అయినా ఇంకా బాగు చేయపించలేదని అన్నారు. ఆ బోరింగ్ లోపల నాలుగు పైపులు పడిపోయాయని పంచాయతీ అధికారులు చెబుతున్నారు కానీ రిపేర్ చేయించడం లేదని ఆయన ఆరోపించారు. మిషన్ భగీరథ నీరు రానప్పుడు ఈ బోరు పాడైపోవడం వల్ల మంచినీటి కోసం అర కిలోమీటర్ దూరం వెళ్లాల్సి వస్తుందని దీనివల్ల ఇక్కడ ప్రజలు అందరూ ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల మాజీ ఉప సర్పంచ్ వాగే ఖాదర్ బాబు, కొండలరావు, విజయ్ కుమార్, వాగే దాసు, సుజాత, కొమరం నరేష్, కురసం సమ్మయ్య, కోసం ధర్మయ్య, కల్తీ లక్ష్మి, వాగే చిలకమ్మా పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్ 31 (ప్రజాగొంతుక) : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ రామయ్య నగర్, హుడా ట్రేడ్ సెంటర్, ఆదర్శ్ నగర్, నెహ్రూనగర్, గోపినగర్, శ్రీరామ్ నగర్ సీ బ్లాక్, సాగర సంఘం కమిటీ హాల్ లలో మరియు నల్లగండ్ల హుడా, నల్లగండ్ల చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ఆవరణలోని పలు కాలనీల్లో, బస్తీలలో విగ్నేశ్వరుడి మండపాలను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.





కమిటీ నిర్వాహకులు, అర్చకులు ఘన స్వాగతం పలికి శాలువాతో కార్పొరేటర్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ప్రతి ఒక్కరూ ఈకో ఫ్రెండ్లీ గణపయ్యను పెట్టి రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండాలని కాంక్షించారు. ఆ విగ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, జనార్ధన్ రెడ్డి, లక్ష్మి నారాయణ గౌడ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింహా గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, విజయందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహా, సుభాష్, రమేష్, రంజిత్, రవికిరణ్, శంకర్ సింగ్, మహేందర్, షాకీర్, ఖాసీం, సాయి, విజయ్, నాందేవ్, గోపినగర్, నెహ్రూనగర్ యూత్ తదితర గణేష్ మండప ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## అంకితభావంతో అందించే సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు

ఘనంగా ఎస్టీఓ నిమ్మల వెంకన్న గౌడ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవం ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు31) సూర్యాపేట : సూర్యాపేట ఉప కోశాధికారి నిమ్మల వెంకన్న గౌడ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని కాసరబాద్ రోడ్డులోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు నిమ్మల వెంకన్న గౌడ్ సురేఖ దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో ప్రజలకు అందించే సేవలతోనే ఉద్యోగికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. నిమ్మల వెంకన్న గౌడ్ విధి నిర్వహణలో అంకితభావం, నిబద్ధతతో పనిచేసి అందరి మన్ననలు పొందారని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, ఉద్యోగ విరమణ అనంతర జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డీటీఓ రవికుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య, బూర శ్రీధర్ భవాని, ఎరుకలి వెంకన్న సంధ్య, జొన్నగాని రాజేష్ సరిత, మహేశ్వర్, దివ్యశ్రీ, శ్రీచరణ్ సాయి, హన్వి శ్రీ, కౌశిక్, నైత్రి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఒక తల్లి పై నీచ వ్యాఖ్యలు చేసిన వారినీ ఎన్నికల్లో

## ప్రజలు సరైన సమాధానం చెప్పాలి



ఆడవారిని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం మంచి సంస్కృతి కాదు : రవికుమార్ యాదవ్ శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్ 31(((ప్రజాగొంతుక ): శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ బొల్లారం చౌరస్తా వద్ద శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ తల్లిగారి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం చేపట్టగా శాంతియుతంగా కార్యక్రమం నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, నాగులుగౌడ్, జిల్లా నాయకులకు కృష్ణంరాజు, దుర్గాప్రసాద్, మాణిక్ రావు, డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, జితేందర్, మహేష్ యాదవ్, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, సీతారామరాజు, గణేష్, పట్టాభిరామ్, జితేందర్, నియోజకవర్గ బీజేపీ శ్రేణులను అధికారం ఉందనే అహంకారంతో పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమంగా అడ్డుకుని అరెస్ట్ చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్ కు తరలించడం కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు నిదర్శనం, ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి తల్లి గారి గురించి కాంగ్రెస్%–%ఆర్జేడీ పార్టీల మద్దతు చేస్తున్న ఉమ్మడి అభ్యర్థి చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలు ప్రతి భారతీయుడి హృదయాన్ని కలిచివేసాయని, తల్లి పట్ల ఇంత హీనమైన వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ మరియు మిత్రపక్షాల అసలైన వారి విష సంస్కృతికి నిదర్శనం అని అన్నారు, ఇది మొదటిసారి కాదు. వ్యక్తిగత దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ కి పరిపాటీగా మారింది, అందువల్లే వారికీ దేశ ప్రజలు ప్రతి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తున్నారు, ఈసారి కూడా బీహార్‌లో, దేశ వ్యాప్తంగా నారీ శక్తి ముందుకు వచ్చి కాంగ్రెస్%–×చీణ×% కూటమికి ఘాటైన సమాధానం ఇస్తుందన్నారు, మన తల్లుల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. తల్లిని దూషించే ఇలాంటి నీచపు నాయకత్వాన్ని భారత ప్రజలు ఎప్పటికీ అంగీకరించరన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో మమల్ని భయపెట్టలేరని, ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని, సరైన సమాధానం చెప్పే తీరుతామని ధీటుగా బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో శాంతి భూషణ్ రెడ్డి, ప్రసాద్, రాజు శెట్టి, రామ్ రెడ్డి, శ్రీనివాస్, శివరాం, విష్ణువర్ధన్ రెడ్డి, సందీప్ గౌడ్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాము, %ంఎ% చాంద్, సురేష్, మాన్యం, అభిషేక్, ప్రభాకర్, శివ భాష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు



## సామూహిక కుంకుమ పూజలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: గణపతి నవరాత్రి వేడుకలలో భాగంగా లక్ష్మీ నగరం గ్రామంలోని దాసాంజనేయ స్వామి వారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి వేడుకలలో 5వ రోజు, ఆదివారం గణనాథుడికి మహిళలచే సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం ఆలయ వ్యవస్థాపకులు, అర్చకులు శివనాగస్వామి ఆధ్వర్యంలో సుమారు 50 మంది మహిళా భక్తులచే సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గణనాథుడికి కుంకుమ పూజ చేయడం వల్ల వచ్చే ఫలితాన్ని ఈ సందర్భంగా భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వీర రాఘవరెడ్డి, గుడ్ల తాతారావు, గుడ్ల శ్రీనివాసరావు, హరిబాబు, కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, వేమన్న, తదితర ఆలయ కమిటీ పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ కె, నరసింహ



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు31) సూర్యాపేట: గణేష్ నవరాత్రుల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ నరసింహ..ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వేదాంత భజన మందిరం ఆలయం దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.. హైదరాబాద్ లోని ఖైరతాబాద్ విగ్రహం కంటే ఒక సంవత్సరం ముందుగానే సుమారుగా 74 సంవత్సరాల పాటు శ్రీరామనవమి గణపతి నవరాత్రులు ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.. పర్యావరణాన్ని పరిరక్షించుటకు బంక మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం పట్ల కమిటీ సభ్యులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్, సీఐ వెంకటయ్య మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు కోశాధికారి సోమ అశోక్, కమిటీ సభ్యులు సోమ సుమన్, మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్ ,కక్కిరేణి విజయ్, ఒరుగంటి శేఖర్, భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ అనంతుల కృపాకర్, రంగరాజు రుక్మారావు మాజీ కౌన్సిలర్ చలమల్ల నరసింహ, చకిలం రాజేశ్వరరావు, మో రిసెట్టి శ్రీనివాస్ విశ్వహిందూ పరిషత్ బైరి విజయకృష్ణ చల్లా సత్యనారాయణ,భజన మండలి సభ్యులు చిత్తలూరు శ్రీధర్, కొత్తూరుస్వాతి, హిమబిందు గోదాదేవి, విజయలక్ష్మి, మందిర అర్చకులు ధరూర్ సింగరాచార్యులు తదితరులు పాల్గొన్నారు..కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ నరసింహ..ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వేదాంత భజన మందిరం ఆలయం దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.. హైదరాబాద్ లోని ఖైరతాబాద్ విగ్రహం కంటే ఒక సంవత్సరం ముందుగానే సుమారుగా 74 సంవత్సరాల పాటు శ్రీరామనవమి గణపతి నవరాత్రులు ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.. పర్యావరణాన్ని పరిరక్షించుటకు బంక మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం పట్ల కమిటీ సభ్యులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్, సీఐ వెంకటయ్య మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు కోశాధికారి సోమ అశోక్, కమిటీ సభ్యులు సోమ సుమన్, మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్ ,కక్కిరేణి విజయ్, ఒరుగంటి శేఖర్, భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ అనంతుల కృపాకర్, రంగరాజు రుక్మారావు మాజీ కౌన్సిలర్ చలమల్ల నరసింహ, చకిలం రాజేశ్వరరావు, మో రిసెట్టి శ్రీనివాస్ విశ్వహిందూ పరిషత్ బైరి విజయకృష్ణ చల్లా సత్యనారాయణ,భజన మండలి సభ్యులు చిత్తలూరు శ్రీధర్, కొత్తూరుస్వాతి, హిమబిందు గోదాదేవి, విజయలక్ష్మి, మందిర అర్చకులు ధరూర్ సింగరాచార్యులు తదితరులు పాల్గొన్నారు..

## మోత్కూర్ వర్ధక సంఘం ఉపాధ్యక్షులుగా కొల్లోజు



యాదాద్రి భువనగిరి 31 ప్రజా గొంతుక యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు మండల వర్తక సంఘం ఉపాధ్యక్షులుగా ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొల్లోజు శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వర్ధక సంఘం జిల్లా కమిటీ మండల కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ వర్తక సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు

## శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానంలోభజనకార్యక్రం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామ పరిధిలో శ్రీశ్రీశ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక దేవస్థానంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం రోజున మహిళ భజన మండలి వారిచే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో దేవస్థాన కమిటీ వారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి గ్రామంలో వినాయక చవితికి లపంగి వెంకటేష్ ,రేణుక దంపతులు అన్నదానకార్యక్రమంనిర్వహించారు.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో లపంగివెంకటేష్, రేణుక దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని, ప్రారంభించారు .ఆలయ ప్రధాన అర్చకులు, బొజ్జ గణపయ్యకు ప్రార్థన గణపతి సంకల్పన కలశపూజ వినాయక అష్టోత్తర శతనామ వలి మంత్రాలు చదువుతూ వినాయక వ్రత కథను వివరించారు. వినాయక స్వామి వారికి తీర్థ నైవైద్యం, ప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సిర్పంగి శ్రీనివాస్ మాట్లాడుతూ , లపంగి వెంకటేష్,రేణుక వారి కుటుంబ సభ్యులు ఎల్లప్పుడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పై స్థాయిలకు ఎదగాలని,విఘ్నేశ్వరుని విఘ్నాలు తొలగి మమ్మలను చల్లగా దీవించాలని కోరుతూ గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని పాడి పంటలు బాగా పండాలని స్వామివారి అనుగ్రహ ము మర్రిగూడ మండల రామిరెడ్డిపల్లి గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ అమ్మ వారి దీవెనలు ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో లపంగి వినోద్ కుమార్ వినాయక విఘ్నేశ్వరుని కమిటీ సభ్యులు సిరిపంగి సుజన్ కుమార్, వడ్డే లోకేష్, లపంగి శరన్, లఫంగి సాయి, భాను లపంగి వెంకటేష్ మహారాజ్ గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చిన్నారుల చిట్టి గణపయ్య నిమజ్జనం

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలోని చిన్నారులు నిర్వహించిన గణనాధుని నిమజ్జన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి వస్తుందని తెలుసుకొని చిన్నారులు తల వంతు చందాలుగా పోగుచేసుకుని వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని మండపాలు తయారు చేసుకుని మరి గణపయ్య నవరాత్రులు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. వివరాలు లోకి వెళితే మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న చిన్నారులు గణపయ్య నవరాత్రులు లో భాగంగా ఐదు రోజులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి 5వ రోజు అనగా ఆదివారం బుజ్జి గణపయ్యను మేళ తాళాలతో డీజే సౌండ్స్ తో పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లి గంగోలు చెరువులో బుజ్జి గణపయ్యను నిమజ్జనం చేస్తూ వెళ్లి రావయ్యా బుజ్జి గణపయ్య అనే నినాదంతో జై గణేశా జై జై గణేశా అంటూ గణపయ్యకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు అఖిల్, నరసింహారావు, శేఖర్, నిఖిల్, కుశాల్ సాయి, అజయ్, విగ్నేష్, ఈశ్వర్, చిన్ను, బన్నీ, వికాస్, వైషు, శ్రీవల్లి, సాయి, తదితర చిన్నారులు పాల్గొన్నారు.

## మణికంఠ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.





శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 31: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పెద్ద గొట్టుముక్కుల గ్రామంలో మణికంఠ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల భాగంగా ఆదివారం రోజున వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ వాస్తవ్యులు గోలిపల్లి అనిల్ రెడ్డి సాహితి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మణికంఠ యూత్ అసోసియేషన్ సభ్యులు సాయి కుమార్ యాదవ్, జిట్టా సాయికుమార్ యాదవ్, శ్రీకాంత్, విక్రమ్, గంగన్న గారి శ్రీకాంత్ అన్నదాతను శాలువతో సత్కరించే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం01 సెప్టెంబర్2025

# గ్రామ శాఖ అధ్యక్షునికి..జన్మదిన శుభాకాంక్షలుతెలిపినరాష్ట్ర నాయకుడు

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ డైనమిక్ లీడర్ నరసింహ చారి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 31:)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం రాచులూరు గ్రామ అధ్యక్షుడు ఊదరి మహేష్ యాదవ్ జన్మదిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డైనమిక్ లీడర్ నరసింహ చారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని తెలియజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి

# గణేష్ చౌక్ విఘ్నేశ్వరుని వద్ద అన్న ప్రసాద వితరణ..

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు31// హత్నూర మండలం కాసాల గ్రామ ముదిరాజ్ సంఘం (గణేష్ చౌక్)) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘన నాథునికి ఘనంగా పూజలు



నిర్వహించారు.అనంతరం ఆందోలు శరత్, చంద్ర,జక్క పల్లి వీరేశం, బడం పేట కృష్ణ,మంగలి హరీష్, ఆందోలు కిరణ్ ,తొంట అశోక్ ,గడ్డ మీది విష్ణు అన్న దాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు.అన్న దాన కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం సభ్యులతో పాటు గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కాగ కాసాల గ్రామంలో నీ గురుకుల గడ్డ వద్ద శివాజీ యువజనసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు వినాయకుని దగ్గర అన్న ప్రసాద వితరణ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

## డెమొక్రటిక్ ఫెడరేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన

# అధ్యక్షుడిగా సాయిని శ్రీకాంత్ కోశాధికారిగా కాసిపేట రవి

భీమారం సెప్టెంబర్ 01 ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: భీమారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ ఆదివారం రోజు నిర్వహించిన మంచిర్యాల జిల్లా డీజే ఎఫ్ అధ్యక్ష ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి సిరిపురం మధుపైన 106 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. అనంతరం డి జె ఎఫ్ నూతన అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ మాట్లాడుతూ..



జర్నలిస్టుల ఆరోగ్యానికి సంబంధించి మరియు వారి పిల్లల విద్యకు సంబంధించి కృషి చేస్తానని వచ్చే వారం పది రోజులలో 100 మంది జర్నలిస్టులకు పది లక్షల రూపాయల కవరేజ్ గల బీమా పాలసీ అందజేస్తానని పేర్కొన్నారు. అనంతరం మంచిర్యాల జిల్లా డి జె ఎఫ్ నూతన కోశాధికారిగా భీమారం మండలానికి చెందిన జనం న్యూస్ రిపోర్టర్ భీమారం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కాసిపేట రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ అధ్యక్ష ఎన్నికలకు భీమారం ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు పోగుల మల్లేష్, ఉపాధ్యక్షుడు కాసిపేట రవి, కోశాధికారి నంది శివకుమార్, జాయింట్ సెక్రెటరీ నూతి నాగరాజు, కార్యవర్గ సభ్యులు నాంపల్లి చంద్రశేఖర్, మంత్రి గజానంద్, కాలువ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆలయం సెప్టెంబర్ 07న మూసివేత

ప్రజా గొంతుక /మల్యాల ఆగస్టు మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం గ్రహణం సందర్భంగా తేదీ0 7-09- 2025 ఆదివారం రోజున రాత్రి రాహు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయం నందు తేదీ 07 -09 -2025 ఆదివారం రోజున మధ్యాహ్నం 12:30 నిమిషాలకు స్వామివారికి నివేదన అనంతరం దేవాలయ ద్వారా



బంధనం చేయబడును మరియు తేదీ 07 -09 -2025 ఆదివారం రోజున 12 గంటలకు నుండి అన్ని అర్జిత సేవలు రద్దు ఖర్చు అయినది తిరిగి గ్రహణం అనంతరం అనగా తేదీ0 8-0 9 -2025 సోమవారం రోజున పుణ్యవచనం సంప్రోక్షణ తిరుమంజనం అండ్ ఆరాధన అనంతరం ఉదయము 7 గంటల నుండి యధావిధిగా భక్తులకు సర్వదర్శనం మరియు హర్షిత సేవలు ప్రారంభమగును పత్రిక ప్రకటనలో ఆలయ ఈవో తెలియజేశారు



# సూర్యాపేట జిల్లా వాసికి డాక్టరేట్

అభినందన సభకు హాజరైన అందెశ్రీ, పటేల్ రమేష్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు31) సూర్యాపేట: ఉమ్మడి నల్లగొండ జిల్లా బాలెంల గ్రామానికి చెందిన స్ప్రెడ్ ఇంటర్నేషనల్ చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి కి మర్యాలాండ్ యూఎస్ఏ డాక్టరేట్ పురస్కారం సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా లోక కవి అందెశ్రీ , తెలంగాణ పర్యాటక అభివృద్ధి ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కవి అందెశ్రీ మాట్లాడుతూ స్ప్రెడ్ ఇండియా ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవ సంస్థ స్థాపించి దాదాపుగా 25 సంవత్సరాలు అయిందని నిరక్షరాస్యత నిర్మూలనలో భాగంగా మారుమూల ప్రాంతాల్లో వయోజన విద్య కేంద్రాలు నెలకొల్పి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కాలి సమయాల్లో విద్య వాలంటీర్ లను నియమించి వారికి తన సొంత నిధితో తోవారికి గౌరవ భృతి ఇస్తూ అనేక మంది విద్యారుల జీవితాల్లో వెలుగులు నింపి వారి భవిష్యత్తుకు బాటలు వేసి వారి ఉన్నతికి కృషి చేస్తున్న పటేల్ శ్రీధర్ రెడ్డి ని అభినందించారు.పటేల్ రమేష్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూసూర్యాపేట నియోజకవర్గంలో 44 పాఠశాలల్లో పదవ తరగతి లో ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఏడు సంవత్సరాల పాటు 2000 నుండి 3000 రూపాయల స్కాలర్షిప్ల అందిస్తూ వారి ఉన్నత అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా బాలెంల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దడం జరిగిందని పాఠశాలకు కంప్యూటర్లు ప్రొజెక్టర్లు, గ్రీన్ బోర్డులు, డెస్క్ బెంజీలు, సైన్స్ లేబరేటరీ, గ్రంథాలయం, కళావేదిక వంటగదులు, మోడల్ టాయిలెట్స్ ఏర్పాటు చేశారని అంతేకాక రెండు ఎకరాల క్రీడాస్థలాన్ని ఉచితంగా పాఠశాలకు అందించి బాస్కెట్బాల్ కోర్టును నిర్మించారని, తను చదువుకున్న సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలవస్తలో ఉండడాన్ని గమనించి నూతన భవన నిర్మాణానికి తన నిధులతో పాటు ప్రభుత్వ సహకారంతో 45 లక్షల వ్యాయామంతో నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఇలాంటి సేవా దృక్పథం ఉన్న శ్రీధర్ రెడ్డి తమ్ముడిగా జన్మించడం నాకు గర్వంగా ఉందని రమేష్ రెడ్డి తెలిపారు.

## విశ్వక్ సేన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో

# మహా అన్నప్రసాద కార్యక్రమం

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల పట్టణంలోని రథాలపంపు ఎల్ఐసి కాలనీలో గల" విశ్వక్ సేన ఫ్రెండ్స్ యూత్" ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుండి పర్యావరణానికి పరిరక్షణగా మట్టి గణపతిని ప్రతిష్టిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రోజు విశ్వక్ సేన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలోని ప్రముఖ



వైద్యులు, జర్నలిస్టులు, ప్రభుత్వ అధికారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వక్ సేన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ... సర్వ విఘ్నాల అధిపతి విఘ్నేశ్వరుని అనుగ్రహం ప్రతి ఒక్కరికీ ఉండాలని ఆకాంక్షించారు. గత 10 సంవత్సరాల నుండి శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు నిర్వహించే పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని యూత్ సభ్యులు పేర్కొన్నారు. మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలోకటకం రవితేజ శికారిసుబ్బు చిప్పవికాస్ పెండం వంశీ కుదేలరక్షిత్ హనుమండ్ల మనోజ్ గుర్రాల కౌశిక్ మచ్చ హేమంత్ జయంత్ రెడ్డి గాండ్ల వరుణ్ కొక్కుల సుమిత్ గౌతం తదితరులు పాల్గొన్నారు



# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని శ్రీసాయి నగర్ లో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు.గత రెండు సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ వేడుకల్లో కొణతం జగదీశ్వర్ రెడ్డి,కొణతంరాజేష్ రెడ్డి, కర్నాటి రవి, పోలేబోయిన ఎల్లయ్య, ఆవుల శ్రీనివాస్, పోలేబోయిన వేణు, చెరుకు వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి మధుకర్,సతీష్, దోనాల శ్రీనివాస్,సతీష్, వెంపటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ చౌక్ విఘ్నేశ్వరుని వద్ద అన్న ప్రసాద వితరణ..

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు31//హత్నూర మండలం కాసాల గ్రామ ముదిరాజ్ సంఘం (గణేష్ చౌక్)) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘన నాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం ఆందోలు శరత్, చంద్ర,జక్క పల్లి వీరేశం, బడం పేట కృష్ణ,మంగలి హరీష్, ఆందోలు కిరణ్ ,తొంట అశోక్ ,గడ్డ మీది విష్ణు అన్న దాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు.అన్న దాన కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం సభ్యులతో పాటు గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కాగ కాసాల గ్రామంలో నీ గిరుకల గడ్డ వద్ద శివాజీ యువజనసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని దగ్గర అన్న ప్రసాద వితరణ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.



# శ్రీరామ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

భీమారం సెప్టెంబర్ 01 ప్రజాగొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి మంచిర్యాల జిల్లా, భీమారం మండల కేంద్రంలోని బీసీ కాలనీ శ్రీరామ గణేష్ మండలి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా శ్రీరామ గణేష్ మండలి వద్ద సామూహిక అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో మంగళహారతులతో వినాయకునికి పూజ నిర్వహించిన తర్వాత, భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వినాయక చవితి నుండి రోజు కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు పూలు పండ్లు నైవేద్యాలతో, భక్తిశ్రద్ధలతో ఆ గణ నాథుడిని పూజిస్తున్నారు అని,ఈ క్రమంలో కాలనీ వాసులంతా కలిసి సామూహిక అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు అని తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల మండలంకల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దండ్ల వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు ఆదివారం రోజున గ్రామంలో వెంకటేష్ ను పరామర్శించారు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు తగిన జాగ్రత్తలు తీసుకొని త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుకయ్య రవి రాజేందర్ లక్ష్మీ రాజు నరసయ్య ధనని లక్ష్మణ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డబ్బా రాజేష్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## గణేశ్ ఉత్సవాల్లో రాజకీయ హడావిడి ఓదెల మండలంలోసందడి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని గ్రామాలు గణేశ్ నవరాత్రుల సందడితో కళకళలాడుతున్నాయి. ఒకవైపు మండపాల ఏర్పాటు, విగ్రహ ప్రతిష్టలతో గ్రామాలు ఉత్సవ వాతావరణంలో తేలియాడుతుండగా, మరోవైపు ఈ వేడుకలు స్థానిక రాజకీయాలకు ముడిపడి పోతున్నాయి. విగ్రహం నుంచి నిమజ్జనం వరకు అయ్యే ఖర్చును స్థానిక నాయకులు భుజాన వేసుకోవడంతో ప్రజలతో మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు.సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు మాత్రమే కాకుండా గ్రామ స్థాయి నాయకులు కూడా అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు, శోభాయాత్రలు వంటి ఏర్పాట్లకు ముందుకు రావడం గమనార్హం. యువతను ఆకర్షించేందుకు హామీలు ఇస్తూ, ఉత్సవాలను రాజకీయ వేదికగా మలచే ప్రయత్నం చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది.అంతేకాదు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గణేశ్ నవరాత్రులు ఒక రిహార్సల్‌గా మారాయి. రిజర్వేషన్లపై అనిశ్చితి కొనసాగుతున్నా, ఏ పంచాయతీ ఏ వర్గానికి రిజర్వ్ అవుతుందన్న లెక్కలు వేసుకుంటూ నాయకులు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఎన్నికల్లో ఆధిక్యం సాధించేందుకు ఈ ఉత్సవాల వేదికగా ప్రజల్లో తమ బలం చాటుకోవాలని భావిస్తున్నారు.మొత్తం మీద, ఓ వైపు వినాయక భక్తి, మరోవైపు రాజకీయ రణరంగం ఈ రెండు కలిసిపోతూ ఓదెల మండల గ్రామాల్లో ప్రత్యేక వాతావరణం నెలకొంది.

## రేబిస్ లక్షణాలతో నాలుగేళ్ల బాలుడు మృతి




జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 31 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ బీర్‌పూర్‌కు చెందిన ఇంద్రాల శిరీష, చంద్రయ్యల మూడో కుమారుడు రక్షిత్ నాలుగు నెలల క్రితం వీధి కుక్కలు దాడి చేశాయి ఈ దాడిలో బాలుడు పక్కనే ఉన్న మురుగు కాలువలో పడ్డాడు. దీంతో కుక్క కరిచినట్లు గమనించని తల్లిదండ్రులు...గాయాలకు మాత్రమే చికిత్స చేయించారు ఈ క్రమంలోనే రెండు, మూడు రోజులుగా బాలుడు తీవ్ర జ్వరంతోపాటు నీటిని చూస్తే భయపడటం, నాలుకను బయటకు తీస్తుండటంతో జగిత్యాల ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ బాలుడిని పరీక్షించిన వైద్యులు హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. అంబులెన్సులో ఆసుపత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించి బాలుడు మృతి చెందాడు

## ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకులు జైపాల్ రెడ్డి ని పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తి గత సహాయకులు జైపాల్ రెడ్డి తండ్రి గత కొద్ది రోజుల క్రితం మరణించగా వారి ఇంటికి వెళ్లి జైపాల్ రెడ్డి తండ్రి చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పరమర్శించారు



## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఫోక్ సాంగ్ ప్రారంభం

ప్రజా గొంతుక జనగామ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఫోక్ సాంగ్ ప్రారంభోత్సవంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిపిసిసి కార్యదర్శి కంచ రాములు పాల్గొని క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత క్లబ్బులు పబ్బుల పేరుతో యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా మన తెలంగాణ సంస్కృతిలో ఉన్న కట్టు,బొట్టు,బోనం ఆచారాలను కాపాడే ఇలాంటి కార్యక్రమాల వల్ల మన సంస్కృతి సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించడమే కాకుండా మనలో ఉన్న కళాకారులను గుర్తించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తున్న వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ వారితో పాటు యూనిట్‌ముఖ్య సలహాదారుడు.కూచన. సుప్రీం, డైరెక్టర్ సందీప్ సామ్, కొరియోగ్రాఫర్ సన్నీ, కెమెరామెన్ మహేష్, హీరోయిన్ ఉమా రేచర్ల. సహాయ నటరాలు సస్విత మరియు యూనిట్ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు.. ఇలాంటి మరిన్ని పాటలను తెలంగాణ ప్రజలకు అందించేందుకు కష్టపడుతున్న నటుడు పంబాల సుధాకర్ ని ప్రత్యేకంగా అభినందించారు..ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బడికె కృష్ణస్వామి, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇంద్ర,జనగామ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మంగశంకర్, ప్రైమ్ 1.సీఈవో మారేడు వినయ్ కుమార్, జెరి పోతుల పరశురాములు, ఉపేందర్ రెడ్డి, మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



### లడ్డును వేలంపాట లో దక్కించుకున్న

## సుచన భార్గవ్ స్వామి

ప్రజా గొంతుక న్యూస్/బాచుపల్లి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ రిపోర్టర్ సురేష్.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కె ఆర్ సి ఆర్ కాలనీలో కేవై రెసిడెన్సీ బి బ్లాక్ కొలువైన గణనాథుడి ఐదు రోజులు పూజలు అందుకున్న లడ్డును వేలంపాట నిర్వహించగా శ్రీమతి సుచన భార్గవ్ స్వామి వారి లడ్డూని 91,116/- సొంతం చేసుకున్నారు.

## టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ...

### – టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జీ టి.కౌసల్య

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ అందిస్తున్నామని టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జ్ టి.కౌసల్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్ నందు పలు టెక్నికల్ కోర్సులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. జావా వెబ్ డెవలప్మెంట్ పైతాన్ సి ,సి ౦౦ ,హెచ్ టి ఎం ఎల్ , సి ఎస్ ఎస్ ,జావా స్క్రిప్ట్, టాలీ విత్ జిఎస్టి, ఆప్టిట్యూడ్ రీజనింగ్ సాఫ్ట్ స్కిల్స్ పై కోచింగ్ అందిస్తామని తెలిపారు.జిల్లాలో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు సెప్టెంబర్ 2 లోపు టాస్క్ సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని , టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 9059506807 నెంబర్ నందు సంప్రదించాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

### సూర్యాపేట డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు31) సూర్యాపేట : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కీలక సవరణ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీలో ఆదివారం ఆమోదం తెలిపిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలో వేడుకలను సూర్యాపేట డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపి, బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలను ఘనంగా నిర్వహించారు.అనంతరం డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిరంతరం బీసీల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు.తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం లభించడంతోంలో రాష్ట్రంలో ఈ బిల్లు త్వరలో కార్యరూపం దాల్చనుందని అన్నారు.భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకుందని తెలిపారు.ఈ సవరణతో రాష్ట్రంలో బీసీలకు మరింత ప్రాధాన్యత దక్కుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంత్రి ప్రగడ అనురాధ, నాయకులు పోలబోయిన నరసయ్య యాదవ్, నాగుల వాసు, గండూరి రమేష్, ఆలేటి మాణిక్యం, రవి, నాగుల మీరా, మాజీ కౌన్సిలర్ వేముల కొండ పద్మ, అన్నమయ్య రాము, ఊట్కూరి దివ్య ,గద్దల శిరీష, తదితరులు పాల్గొన్నారు.

